ప్రజాశక్తి

మంగళవారం 23 జులై 2024 8 పేజీలు

ప్రకాశం బాపట్ల

మరమ్మతులకు నోచని నల్లమడ వాగు

పంటలను ముంచుతున్న 'నల్లమడ'

- దశాబ్దాలుగా ఆధునీకరణకు నోచని వాగు
- పంటల నష్టంతో రైతుల ఇక్కట్లు
- పట్టించుకోని పాలకులు

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

దశాబ్దాలుగా నల్లమడ వాగు ఆధునీకరణ పనులు చేపట్టలేదు. దీంతో ప్రతి ఏటా తుఫాన్లు, భారీవర్షాల వచ్చిన సందర్భాల్లో వరదనీరు దిగువకు వెళ్లే అవకాశం ఉండటం లేదు. దీంతో లక్షల ఎకరాల్లోని పంటలు నీట మును గుతున్నాయి. నల్లమడతో పాటు పలు వాగుల మరమ్మతుల గురించి పాల కులు పట్టించుకున్న దాఖలాలు లేవు. వరదలు సంభవించి రైతులు నష్టపోయిన సమయాల్లో రైతులను పరామర్శించి నిధులు మంజూరు చేస్తామని హామీలు ఇస్తున్నారు. ఆ హామీలు ఆచరణను నోచడం లేదు.

బాపట్ల జిల్లాకు ఎగువ ప్రాంతంలోనున్న నల్లమడ అడవుల్లో కురిసే వర్షపు నీటితో ఏర్పడిన నీటి ప్రవాహం చిలకలూరిపేట వద్ద ఓగేరు వాగు, చీరాల ప్రాంతంలో నల్లమడ వాగు, బాపట్ల వద్ద నాగరాజు కాలువగా పిలుస్తారు. ఇది సూర్యలంక సమీపంలో సముద్రంలో కలుస్తుంది. 1970కి ముందు వరకూ నల్లమడ వాగు అనేక గ్రామాలకు తాగునీటి వనరుగా ఉంది. నాగార్జునసాగర్ కుడికాలువ ఆయకట్టుకు అనుసంధానంగా ప్రత్యేకంగా మురుగు కాలువను ▶ 7లో

ఇసుకపైనే ఇరకాటం

- ఉచితం పేరుతో అమ్మకంపైనే చర్చ
- రవాణాపై పోలీసుల దృష్టి
- ఏం చేయాలనేదానిపై ప్రభుత్వ పెద్దల తర్జనభర్జనలు

ప్రజాశక్తి-ఒంగోలుబ్యూరో

ఇసుకపై పాలకపక్షం ఇరకాటంలో పడుతోంది. చంద్రబాబు ఎన్నికల ప్రచారంలో ఉచితంగా ఇసుకను ఇస్తామని ప్రకటించారు. ఊరూరా ఇదే విషయం ఘంటా పథంగా చెప్పారు. దీంతో నిర్మాణ రంగానికి ఊరటగా భావించారు. భవన నిర్మాణ కార్మికుల్లోనూ ఉచిత ఇసుక సానుకూల చర్చకు దారితీసింది. తెలుగుదేశం అధికారంలోకి రాగానే ఉచిత ఇసుక ఇస్తారనుకుంటే నిల్వలను అమ్మకానికి పెట్టారు. పైగా ఉచిత ఇసుక పేరుతో మంత్రితో పాటు పాలకపక్ష ఎమ్మెల్యేలు కార్యక్రమాన్ని ఆర్భాటంగా ప్రారంభించారు. పేరుకే ఉచితం. టన్ను ఇసుక రూ.247 చేశారు. గత ప్రభుత్వ హయాంలో టన్ను రూ.475 ఉంటే దాన్ని సగానికి సగం తగ్గించారంతే. రవాణా ఛార్జీలు,సీనరేజీ పేరుతో ఈ వసూళ్లు పెట్టారు. అయితే ట్రాక్టర్ బాడుగతో కలుపుకుంటే ట్రక్కు ఇసుక రూ.2 వేలకుపైగానే ఉంది. దీనిపై ప్రజల్లో సానుకూలత రాలేదు. మరోవైపు ప్రతిపక్షాలు కూడా విమర్శిస్తున్నాయి. ఉచితం ఎక్కడంటూ వైసిపి నేతలు ప్రశ్నిస్తున్నారు. మిగతా రాజకీయ పార్టీలు కూడా ఉచితంపై ప్రశ్నిస్తున్నాయి. జిల్లాలో ఒంగోలు, జరుగుమల్లి వద్ద పాత నిల్వలున్నట్లు గుర్తించారు. వాటిని ప్రస్తుతం అమ్ముతున్నారు. దీంతో ఇసుక అమ్మకాలపై రాష్ట్ర ప్రభుత్వం ఇరకాటంలో పడింది. విమర్శలు పెరుగుతున్నాయి. ప్రభుత్వానికి ఈవిధానం వల్ల మైలేజీ రావడం లేదు. విమర్శలు పెరుగుతున్నాయి. మరోవైపు పాలకపక్ష నేతలు ఇసుకను ఆదాయ వనరుగా మార్చుకునే ఆలోచనలో పడ్డారు. పలుచోట్ల అక్రమ తవ్వకాలు మొదలు పెట్టారు. ఇసుక రీచ్‌లు ఉన్న చోట్ల ఎమ్మెల్యేలు కొందరిని ఎంపిక చేసి వారికి అప్పగిస్తున్నారు. ఇంకా ఆ తరహా రవాణా మొదలైతే కాలేదు. గత ప్రభుత్వం మాదిరిగానే ఇసుకపై కన్నేశారు. ఈ పరిణామాలను గమనించిన సిఎం చంద్రబాబు ఇసుకపై పదేపదే ప్రస్తావి స్తున్నారు. మంత్రివర్గ సమావేశం లోనూ ఇసుక జోలికి మంత్రులు, ఎమ్మెల్యేలు వెళ్లొద్దని హెచ్చరించారు. అయితే అంతటితో ఆగుతారా? అంటే కనిపించడం లేదు. నదులు, వాగుల్లో ఇసుకకు అవకాశాలున్న ▶ 2లో

సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలి

- చిరు ఉద్యోగుల తొలగింపును ఆపాలి
- నీటి పారుదల ప్రాజెక్టులను నిర్మించాలి
- మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అఘాయిత్యాలను అరికట్టాలి
- ఉపాధి హామీ కూలీల సమస్యలను పరిష్కరించాలి
- సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం తీర్మానం

సమావేశంలో మాట్లాడుతున్న వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలని సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం కోరింది. సిపిఎం జిల్లా ప్లీనరీ సమావేశం సుందరయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు హాజరయ్యారు. జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రజా సమస్యలపై తీర్మాణాలు చేశారు. తీర్మాణాలను సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ సోమవారం పత్రికలకు విడుదల చేశారు. వర్షాకాలం ప్రారంభమైనందున ప్రజలను సీజనల్ వ్యాధులు చుట్టుముట్టాయని తెలిపారు. మలేరియా, డయేరియా, డెంగీ, చికెన్‌గున్యా, మెదడువాపు, బోధకాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వాతావరణ మార్పుల వల్ల వైరల్ ఫీవర్, టిబి, న్యూమోనియా, శ్వాసకోశవ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ వ్యాధులు రాకుండా తక్షణమే చర్యలు చేపట్టి ప్రజలను కాపాడాలని కోరారు. చీమకుర్తిలో మలేరియా కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయని, యర్రగొండపాలెం, మార్కాపురంలోనూ కేసులు వస్తున్నాయని తెలిపారు. వ్యాధులు నివారణ కోసం గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని కోరారు. ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసి ప్రతిరోజు బ్లీచింగ్ పిచికారీ చేయాలన్నారు. పట్టణ ప్రాంతాలలో నీటి నిల్వ కేంద్రాలపై దృష్టిపెట్టి, శుభ్రం చేయించాలన్నారు. ప్రజలు ఎక్కువగా నివాసం ఉండే చోట క్లినిక్‌లు ఏర్పాటు చేసి, అవగాహన కల్పించాలన్నారు. ప్రజలకు అవసరమైన మందులు సరఫరా చేయాలని కోరారు. రాష్ట్రంలో నూతన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చిరుద్యోగులు, స్కీం వర్కర్లపై దాడులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఫీల్డ్ అసిస్టెంట్స్, విఒఎలు, మధ్యాహ్న భోజన పథకం, మున్సిపల్, స్వచ్ఛ భారత్ కార్మికులు, రేషన్ డీలర్లు, అంగన్‌వాడీలను అనేక మందిని తొలగించి, వారి స్థానంలో కొత్తవారిని నియ మించే ప్రయత్నాలు జరుగు తున్నాయన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు 800మంది ఉంటే అందులో 600 మందిని తొలగించి కొత్తవారిని పెట్టుకున్నారని తెలిపారు. విఒఎలు 1000 మంది ఉంటే 200మందిని తొలగిం చారన్నారు. అన్నీ మండలాలలో ఉద్యోగం మానుకోవాలని ఒత్తిడిచేస్తున్నారని తెలిపారు. మధ్యాహ్న భోజన పథకం కార్మికులు ▶ 2లో

కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న బాధితులు

పోస్టాఫీసులో ..

నగదు గోల్‌మాల్

కలెక్టరేట్ ఎదుట బాధితుల నిరసన

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

మోసం చేసి తమ నగదు కాజేసిన పోస్టల్ ఉద్యోగిపై చర్యలు తీసుకోవాని కోరుతూ బాపట్ల జిల్లా నగరం మండలం సిరిపూడి గ్రామానికి చెందిన బాధితులు గ్రీవెన్స్‌లో జిల్లా కలెక్టర్, ఎస్‌పిలకు సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం బాపట్ల జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ సిరిపూడి గ్రామస్తులు పోస్టాఫీసులో సుమారు చిన్నమొత్తాల పేరుతో రూ.60 లక్షలు పొదుపు చేసినట్లు తెలిపారు. అక్కడి పోస్టల్ ఉద్యోగి ఒడుగు గోపి మనోజ్ వర్మ ఆ నగదును ఖాతాదారుల అకౌంట్‌లో జమ చేకుండా పారిపోయినట్లు తెలిపారు. ఖాతాదారులను మోసం చేసిన గోపి మనోజ్ వర్మపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం డిమాండ్ చేశారు. సిరిపూడి చుట్టుప్రక్కల పేద ప్రజలు, వ్యవసాయ కూలీలు,చేతి వత్తిదారులుగా జీవనం గడుపుతున్నట్లు తెలిపారు. వారంతా కూలి పనులు చేసుకొని పోస్టాఫీసులో పొదుపు చేసుకున్నట్లు తెలిపారు. పోస్టల్ ▶ 7లో

సీజనల్ వ్యాధుల నుంచి ప్రజలను కాపాడాలి

'మొదటిపేజీ తరువాయి)

1200 మంది పనిచేస్తుంటే 300 మందిని తొలగించారన్నారు.కొన్ని మున్సిపాలి టీలలో కార్మికులను తొలగిస్తున్నారని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్మికులు 1000 మంది పనిచేస్తుంటే 400 మందిని తొలగించారని తెలిపారు. జిల్లాలో 2900 మంది అంగన్‌వాడీలు పనిచేస్తున్నారని, వీరిమీద ఒత్తిడి ఎక్కువగా ఉందన్నారు. ఆశా వర్కర్లు 2000 మంది ఉంటే వీరి పరిస్థితి అలాగే ఉందన్నారు. రేషన్ డీలర్లు 1000 మంది ఉంటే 1000 మందిని తొలగించారని చెప్పారు. వీరందరిని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో నీటి పారుదల ప్రాజెక్టులు పూర్తి కానుందన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. పశ్చిమ ప్రకాశంలో వెలిగొండ ప్రాజెక్టు అత్యంత ప్రధానమైనదని తెలిపారు. ఆ ప్రాంత ప్రజలకు తాగునీరు, 4లక్షల ఎవరాలకు సాగునీరు అందించే ప్రాజెక్టు నిర్మాణం 20 సంవత్సరాలుగా పూర్తి కాకపోవడం శోచనీయమన్నారు. ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమైనందున నిర్వాసితుల సంఖ్య కూడా పెరిగినటుల వివరించారు. నిర్వాసితులను పూర్తిస్థాయిలో గుర్తించి వారికి నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ప్రాజెక్టుకు 42 టిఎంసిల నికర జలాలను కేటాయించాలని కోరారు. కొట్టుకుపోయిన గుండ్లకమ్మ గేట్ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి వర్షాలకు వచ్చే నీటితో ప్రాజెక్టు ను నింపాలని సూచించారు. ప్రాజెక్టుకు ఐదు టిఎంసిల నికర జలాలను కేటాయించాలని కోరారు. నాగార్జునసాగర్ ఒంగోలు బ్రాంచి కాలువ నుంచి వెళ్లే కారుమంచి కాలువ మధుకాన్ గ్రానైట్‌లోకి జారిపోయి మూడు సంవత్సరాలు అయ్యిందన్నారు. ప్రస్తుతం తాత్కాలికంగా పాత కాలువనే వెడల్పు చేసి నీటిని నడిపే పనిలో ప్రభుత్వం, అధికార యంత్రాంగం ఉందన్నారు. క్వారీ కింది భాగం నుంచి రక్షణ గోడ నిర్మించి కాలువను పునరుద్ధరించడం ద్వారానే కాలువ పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి వస్తుందన్నారు. పిసిపల్లి మండలంలో నిర్మించిన పాలేటిపల్లి రిజర్వాయర్‌కు కుడి, ఎడమ కాల్వలు నిర్మించడం ద్వారా సుమారు ఐదారు గ్రామాలలో2000 ఎకరాలలో వరి పంట సాగు అవుతుందన్నారు. ఈకాలువను వెంటనే తవ్వాలన్నారు. సంగమేశ్వ ప్రాజెక్టు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు.

మహిళలు, చిన్నారులపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలన్నారు. వాటిని ప్రేరేపిస్తున్న మద్యం, మత్తుపదార్థాల నిషేధానికి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళలపై ఘోరాలకు పాల్పడేవారికి షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తామని ముఖ్యమంత్రి కన్నెర్రజేసినా, స్త్రీలపై దాడులకు ఒడిగట్టేవారికి అదే చివరిరోజు అవుతుందని హోంమంత్రి హెచ్చరించినా ఘోరాలు, వేధింపులు ఆగలేదని నిత్యం జరుగుతున్న దాడులను బట్టి అర్ధమవుతోందన్నారు. గత 40రోజుల్లో రాష్ట్రంలో 20 మంది మహిళలు, బాలికలపై మానవ మృగాల లైంగిక దాడులు జరిగాయన్నారు. అందులో నలుగురు అత్యాచారానికి గురై పాశవికంగా హత్య గావించడ్డారని పేర్కొన్నారు.

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని కోరారు. గత 12 వారాలుగా కార్మికులు చేసిన పనులకు డబ్బులు చెల్లించలేదని, దీంతోపేదలుఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉపాధి హామీ బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు. జిల్లాలో గత 40 రోజులుగా పనులు ఆపారని, పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు. లేని పక్షంలో నిరుద్యోగ భృతి ఇవ్వాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్లీనరీ సమావేశంలో విస్తృతంగా చర్చించినట్లు హనీఫ్ తెలిపారు. ఆయా సమస్యలపై ప్రజలను సమీకరించి రానున్న రోజుల్లో పోరాటాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి పాల్గొన్నారు.

ఇసుకపైనే ఇరకాటం

(మొదటిపేజీ తరువాయి)

చోటల్లా ఏదో తరహాలో ఆదాయం పొందేందుకు వ్యూహం ఆలోచిస్తున్నారు. అయితే ఇపుడు మూడు పార్టీలు కావడంతో ఐక్యత కూడా కష్టమే. పొదిలి మండలం గోగినేనివారిపాలెంలో డోజర్లతో ఇసుకను తవ్వుతుండగా పోలీసులు దాడులు చేసి అడ్డుకున్నారు. ఇక్కడ వ్యాపారం చేసేవాళ్లయితే అడ్డుకుంటే నష్టం లేదు. అయితే నిజంగా అవసరమున్న రైతులో లేక పేదలో ఐతే పరిస్థితి ఏమిటన్నదీ చూడాలి. కొన్నిచోట్ల ఏదో తరహాలో రవాణా జరుగుతోంది. ఇసుకను నిర్మాణ దారులు తమ అవసరాలకు తీసుకునిపోయే పరిస్థితిపైనా స్పష్టత లేదు. పోలీసుల నియంత్రణ పెట్టారు. ఉచితానికి ఈ నియంత్రణ నిఘాలు ఎందుకనే చర్చ ముందుకు వస్తోంది. ఇప్పటికీ డంపింగు యార్డుల ద్వారానే కొనుగోలు చేయాల్సి వస్తోంది. ఇదెక్కడి ఉచితమనే చర్చ లేకపోలేదు. ఇసుక విధానంపై స్పష్టత లేదనే చర్చ నిర్మాణదారుల్లోనూ ఉంది. కొద్దిరోజులు వేచి చూద్దామనే భావనలో ఇంకా బయటపడటంలేదు. ఏదేమైనా ఉచితం పేరుతో ఇసుక అమ్మకం విధానం నడుస్తోంది. దీనిపై పాలకపెద్దలు రానున్న కాలంలో మరింత ఇబ్బంది పరిస్థితి ఎదుర్కోనేలా కనిపిస్తోంది. 2014-19 మధ్య ఉన్నట్లుగానే ఇసుక విధానం ఉంటేనే మంచిదనే భావన వ్యక్తమవుతోంది.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఒంగోలు

EP NO : 83/2023
OS NO : 261/2018

Between

1) శిఖాకోల్లి రామకృష్ణ దాసు(డైడ్)
2) శిఖాకోల్లి కనకదుర్గాదేవి మరియు ఇతరులు
.... డిక్రీ హెూల్డర్

మరియు

1) పాతూరి శ్రీనివాసరావు (డైడ్)
2) పాతూరి రమాదేవి మరియు ఇతరులు
.... జడ్జిమెంట్ డెబిటార్

To
R3) పాతూరి మాధవి D/o శ్రీనివాసరావు
R4)పాతూరి మధు S/o శ్రీనివాసరావు
నివాసం : D.NO 35/54-652,
పవర్ ఆఫీస్ ఎదురు, కర్నూల్ రోడ్డు, ఒంగోలు.

పై తెలుపబడిన EP 83/2023 నందు డిక్రీ బాకీ రాబట్టుకోనుటకు డిక్రీ హెూల్డర్, జెడిఆర్ పై EP దాఖలు చేసి యున్న దరిమిల శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం పలుమార్లు జెడిఆర్ లకు నోటీసులు పంపియున్నను జారీ కానందున పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసులు తెలియపరచుటకు శ్రీ కోర్టు వారు ఆర్డర్ వేసి ఉన్నారు. కావున పై తెలుపబడిన 3 మరియు 4వ జెడిఆర్స్ ఈ పేపర్ ప్రకటన ను నోటీసుగా భావించి తేదీ:02-08-2024 న ఉదయం గం.10:30ని.లకు శ్రీ కోర్టు వారి సమక్షమునందు స్వయంగా గాని లేదా వకీలు ద్వారా గాని హాజరు కావలెయను లేనిచో మీపరోక్షముగా తీర్మానింప బడుదురు.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది : 20-07-2024 ఇట్లు
పిట్టల లక్ష్మయ్య
అడ్వకేట్, ఒంగోలు
సెల్: 98488 35099

సంతనూతలపాడులో ఫాగింగ్

ప్రజాశక్తి-సంతనూతలపాడు

సంతనూతలపాడులో సోమవారం సాయంత్రం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో డెంగీ, చికెన్ గున్యా, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు దోమల నివారణకు ముమ్మరంగా ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంచాయతీ సర్పంచ్ దర్శి నాగమణి, ఉప సర్పంచ్ ఐవి సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి ఎం శ్రీరామమూర్తి, పంచాయతీ బిల్ కలెక్టర్ పి బాబురావు పర్యవేక్షించారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు బొడ్డు శంకర్, మండల తెలుగు యువత అధ్యక్షులు ముప్పరాజు శ్రీనివాసరావు మండల టిడిపి బీసీ సెల్ అధ్యక్షులు ఆర్‌వి సురేష్‌బాబు, నాయకులు చిట్టెంశెట్టి శ్రీనివాసరావు మార్పుడి జనార్దన్, అంజయ్య, కందేపి వాసు, దుంపా సుబ్బారెడ్డి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ తెనాలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఇ.పి.నెం.39/2023 ఇన్ ఒ.యస్.నెం.143/2020

బిట్వీన్ :
గోగినేని సాంబశివరావు .... డి. హెచ్.ఆర్
ఎదిరి
వంకమామిడి బాలనరేంద్ర ... జె.డి.ఆర్

వేలం ప్రకటన

పై నెంబరు ఇ.పి. లో జె.డి.ఆర్ తాలుకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్థిని ది. 13-08-2024 వ తేదిన ఉదయం 10:30 నిలకు పై కోర్టువారి యెదుట వేలం వేయబడును. కావున పాటలో పాల్గొనదలచిన వారు ది. 13-08-2024 న ఉదయం 10:30 ని॥ లకు పై కోర్టువారి యెదుట హజరై వేలం పాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

గుంటూరు జిల్లా, (ప్రస్తుతం బాపట్ల జిల్లా), కొల్లూరు సబ్ డిస్ట్రిక్, వేమూరు మండలం, వేమూరు గ్రామము లోని యస్.నెం. 336, య. 0-77 ట్లు మాగాణి భూమి ఈక్రింది హద్దులు మధ్య
తూర్పు : సర్కార్ డొంక దక్షిణం : సర్కార్ డొంక
పడమర : లంకా వెంకట సుబ్బారావు భూమి
ఉత్తరం : లంకా వెంకట సుబ్బారావు మరియు ఇతరులు భూమి
డి.హెచ్.ఆర్ విలువ రూ. 10,00,000/-
యన్.బి. : ఇ.సి. దాఖలా అన్యాక్రాంతములు లేవు.
అమీన విలువ రూ.25,00,000/-
వేలం తేది : 13-08-2024

వెలినేని రాఘవయ్య,
అనంతగిరి నాగవిజయకుమార్,
పోకల లత
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్స్,
తెనాలి, గుంటూరు జిల్లా.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE : AT ONGOLE
O.S.No : 579/2020

Between :
M/s Union Bank of India, eE-Andhra Bank)
CSR Sarma College Branch,
Ongole Town, represented by its Senior Branch Manager
Jakkula Sai Srikanth ...Plaintiff
Vs.
M/s Siva Photo Lamination & Digital Creation,
Proprietor **Mulavisala Parvathi** ...Defendant

Defendant Address

M/s Siva Photo Lamination & Digital Creation,
Proprietor **Mulavisala Parvathi,**
W/o Mulavisala Mallikarjuna,
Hindu, Business, Aged about 33 Years,
Shop No:16, Vijaya Complex, Kurnool Road,
Ongole Town and Mandal, Prakasam district.

పై దావాను వాది, ప్రతివాది అయిన మీపై తన బాకీ రాబట్టుకొనుటకై గాను దాఖలు చేసియున్నారు. సదరు దావా పైకోర్టునందు నిల్వలో ఉండగా వాది I.A.No:261/2024, I.A.No:262/2024 అను రెండు పిటీషన్లను మీపై దాఖలు చేసి యున్నారు. సదరు పిటీషన్ల నోటీసులను శ్రీయుత కోర్టువారు మీకు అనేక పర్యాయములు పంపిననూ వాటిని మీరు తీసుకొనకుండా కాలయాపన చేయు చున్నందున శ్రీకోర్టు వారు మీకు ఈ పత్రికా ముఖంగా నోటీసులకై ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు తేది 01-08-2024న ఉదయం 10:30 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కాగలరు. లేని ఎడల మీపై పరోక్షముగా పై పిటీషన్లను శ్రీకోర్టు వారు తీర్మానించదరని మీకు తెలియ చేయడమైనది.

(శ్రీకోర్టు వారి ఆదేశానుసారం మేరకు)
ఇట్లు
శ్రీమతి బియ్యపు శారద, కె.ఎన్. క్రిష్ణవేణి
వాది తరపు న్యాయవాదులు,
ఒంగోలు ఒంగోలు.
తేది :22/07/2024 సెల్ : 9247523710

మహారాజశ్రీ పొదిలి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఓ.ఎస్. నెం:334/2023

కారం శెట్టి వెంకట గురు మధుసూదనరావు ... వాది
వర్సెస్
మాకినేని అమర సింహం ... ప్రతివాది
టు,
మాకినేని అమర సింహం, తండ్రి వెంకట నరసింహం, పెట్రోల్ బంకు దగ్గర, చిన్న బస్టాండు, ఒంగోలు రోడ్డు, పొదిలి, ప్రకాశం జిల్లా.

దావా సమను

పై నెంబరు వాది దావా ప్రాంసరీ నోటు పరిహారమును రాబట్టే నిమిత్తం డిక్రీ కోరి నీ మీద దావాను పై వారి కోర్టులో దాఖలు చేయగా ప్రతివాది అయిన మీకు దావాసమను జారీ నిమిత్తము తేదీ:09-08-2024నకు వాయిదా కలదు. సదరు తేదీన మీరు ఉదయం గం.10:30 ని.లకు పై వారి కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపవలసినది. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడునని తెలుసుకొనవలెను.

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా తేది:09-08-2024 ఇట్లు
తాటికొండ రామ మోహన్‌రావు,
వాది తరపు అడ్వకేట్, పొదిలి,
ప్రకాశం జిల్లా.
సెల్ :9885636729.

IN THE COURT OF THE CIVIL JUDGE: NANDYAL
(IInd ADDITIONAL SENIOR DIVISION)
O.S.No. 46 /2023

Mallu Jayachandra Reddy. ...Plaintiff
-versus-
Palaji Dorai Raju. ...Defendant

SUMMONS TO DEFENDANT

ADDRESS:
Palaji Dorai Raju, S/o P. Jacob @ P. Papanna, aged about 51 years, Hindu, R/o H.No.10 - 274 , Near Water Tank, Obbapuram, Donakonda Village and Mandal, (R.S) Prakasam District.

పై నెంబర్ దావాను వాది, ప్రతివాది అయిన మీపై specific performance దావాను దాఖలు చేసి ఉన్నాడు. పై దావా యందు ప్రతివాది అయిన మీకు దావా సమనలకు గాను 31-07-2024వ తేదిన పై దావా వాయిదా ఉటుంది. కావున defendant అయిన మీరు పై దావా యందు 31-07-2024వ తేదిన ఉదయం 10:30 గంటలకు పై కోర్టు ఎదుట కుద్దుగా గాని, వకీలు ద్వారా గాని, హాజరు అయి పై దావా యందు మీ యొక్క ఆక్షేపణలు తెలుపవలెను. లేని యెడల మీ పరోక్షంగా పై దావాను కోర్టు వారు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియచేయమైనది.

కోర్టు వారి ఉత్తర్వు మేరకు

వాయిదా : 31-07-2024

S.M.Naidu
Advocate,
Nandyal Town,
Cell No: 94416 89764
Advocates for Plaintiff.

మహారాజశ్రీ నరసరావుపేట ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గారి కోర్టులో

ఓ.యస్. నెం. **69/2021** ఐ.ఎ. నెం. **19/2022**

బోయపాటి పేరయ్య, తండ్రి : అనంతరాములు, డోర్ నెం. 4-114, వేల్పూరు గ్రామం, శావల్యాపురం మండలం. .... పిటీషనరు / వాది
అండ్
పత్తిపాటి శ్రీకాంత్, తండ్రి : వెంకటేశ్వర్లు, వ్యాపారం, తూర్పు అగ్రహారం, రామచంద్రాపురం గ్రామం, జరుగుమల్లి మండలం, ప్రకాశంజిల్లా.
.... రెస్పాండెంట్ / ప్రతివాది

పై నెంబరు దావాలో జప్తు పిటీషన్ ఐ.ఎ. 19/2022 రున శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం చాలాసార్లు నోటీసులు మీకు పంపిననూ యీ దావా విషయం మీకు తెలిసి కూడా ఐ.ఎ. 19/2022 పిటీషన్‌లో నోటీసులు తీసుకోకుండా కాలయాపన చేయుచున్నారు. కనుక యీ పేపరు నోటీసు ద్వారా పై కోర్టువారి యెదుట ది. 02-08-2024వ తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు హాజరు అయి మీకు గల ఆక్షేపణలు తెలుపుకో వలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 2-8-2024

శ్రీ ఎ.అజయ్‌బాబు,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
వినుకొండ.

దావా సమను

సి.పి.సి. ఆర్డర్ 5 రూల్ 1 మరియు 5
మహారాజశ్రీమార్కాపురం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్. 32/2024

రుద్రపాటి అచ్చమ్మ ..... వాది
వర్సెస్
కొల్లా చిన్న చెన్నయ్య ...... ప్రతివాది
టు,
ప్రతివాది:
కొల్లా చిన్న చెన్నయ్య, వయసు: 46 సం॥
తండ్రి: రాజారావు, హిందూ, వ్యాపారం,
నివాసం: ఇసుక త్రిపురవరం గ్రామం
పుల్లలచెరువు మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలోని వాది దావా పరిహారం నిమిత్తం అనగా వాది పేర 07-12-2020 తేదీన రూ. 1,16,000/-లకు నీవు వ్రాయించి ఇచ్చిన ప్రామిసరి నోటు బాకీని గూర్చి, పై కోర్టులో, పై నెంబరున నీ మీద దావా దాఖలు చేసియున్నది. ఇందు విషయమై నీకు దావా సమన్లు పంపగా, అవి నీకు ముట్టని కారణం చేత, ఈ పేపరు దావా సమను ద్వారా నీకు తెలియజేయునది ఏమనగా 22-08-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు, పై కోర్టులో స్వయముగా లేదా వకీలు ద్వారా గానీ హాజరై నీకు ఆక్షేపణలు ఉన్నయెడల తెలియజేసుకొనవలసినది. లేని యెడల నీ పరోక్ష మందు విచారించి తీర్మానించబడును.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

వాయిదా: 22-08-2024 **వి.శ్రీనివాసరావు**
మార్కాపురం అడ్వకేట్, మార్కాపురం
సెల్: 9440510490.

గ్రామపంచాయతి కార్యాలయము - కొత్తపేట

ఆర్.ఓ.సి.నెం: 42/2024 **టెండరు ప్రకటన** **తేది: 22.07.2024**

బాపట్ల జిల్లా వేటపాలెం మండలం కొత్తపేట గ్రామపంచాయతికి ఈ దిగువ తెలియజేయబడిన ప్రకారము టెండర్లు తేది:- 30.07.2024 ఉదయము గం.11.00ల నుండి గం.12.30ని ల వరకు క్రింది సంతకము చేసిన వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని సిల్డు టెండర్లు స్వీకరించబడును. అదే రోజు మధ్యాహ్నం గం.3.00లకు పంచాయతి కార్యాలయము నందు హాజరయిన టెండరుదారుల సమక్షం లో తెరవబడును. టెండర్లలో పాల్గొనదలచిన వారు ఈ దిగువన తెలియజేసిన ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. మిగిలిన విషయములు కార్యాలయము పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం	పోస్టుల వివరములు	పోస్టుల సంఖ్య	ధరావత్తు ఒక్కొకరికి
1	కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు (వ్యక్తిగత) (అనుభవము ఉన్న వారు మాత్రమే)	33	రూ.250.00
2	శానిటరి ఇనస్పెక్టర్ (వ్యక్తిగత (అనుభవము ఉన్న వారు మాత్రమే)	1	రూ.250.00
3	శానిటరి మేస్త్రి (వ్యక్తిగత) (అనుభవము ఉన్న వారు మాత్రమే)	2	రూ.250.00
4	పార్ట్ టైం బిల్లు కలెక్టర్ (వ్యక్తిగత (అనుభవము ఉన్న వారు మాత్రమే	2	రూ.250.00
5	ఎలక్ట్రిషియన్ (వ్యక్తిగత) (అనుభవము ఉన్న వారు మాత్రమే)	2	రూ.250.00
6	టర్న్ కాక్ (వ్యక్తిగత) (అనుభవము ఉన్న వారు మాత్రమే)	2	రూ.250.00
7	ట్రాక్టర్ డ్రైవర్ (వ్యక్తిగత) (డ్రైవింగ్ లైసెన్సే కలిగి ఉండాలి (అనుభవము ఉన్న వారు మాత్రమే)	4	రూ.250.00
8	రాత్రి కాపలదారుడు (వ్యక్తిగత) (అనుభవము ఉన్న వారు మాత్రమే)	1	రూ.250.00

నిబంధనలు :-

1. టెండర్లు ఏ కారణము తెలుపకయే కార్యదర్శి గారికి వాయిదా వేయుటకు మరియు రద్దు చేయుటకు పూర్తి అధికారము కలదు .
2. టెండర్లు శ్రీయుత కలెక్టర్ / జిల్లా పంచాయతీ అధికారి, బాపట్ల వారి ఉతర్వులకు లోబడి ఆమోదించబడును.
3.గ్రామ పంచాయతీ నిధులు అందుబాటు మేరకు మాత్రమే చెల్లింపులు చేయబడును.

ఇట్లు ఇట్లు
సం// **బడుగు రమేష్ బాబు** సం// **S.శేషయ్య**
పంచాయతీ కార్యదర్శి ప్రత్యేక అధికారి
గ్రామ పంచాయతీ కొత్తపేట గ్రామ పంచాయతీ కొత్తపేట

మల్లయ్య ముఠాను అరెస్టు చేయాలి

దళిత నేత నీలం నాగేంద్రరావు డిమాండ్

కలెక్టరేట్ వద్ద బాధితుల ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

తాళ్లూరు మండలం చింతలపాలెంలో దళిత, గిరిజనులు సాగు చేసుకుంటున్న భూముల్లో పంట ధ్వంసం చేసిన వైసిపి నాయకుడు ఎడ్ల మల్లయ్య ముఠాను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు.కలెక్టరేట్ వద్ద చింతలపాలెం బాధిత దళిత, గిరిజనులు సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాగేంద్ర రావు మాట్లాడుతూ పెద్దల కాలం నుంచి చింతలపాలెంకు చెందిన ఎస్‌సి, ఎస్‌టిలు ఉమ్మడి గడ్డ, పోరంబోకు భూముల్లో పంటలు పండించుకుంటున్నారన్నారు. దళిత, గిరిజనులు శ్రమ, డబ్బుని వెచ్చించి చేలల్లో రాళ్ళు ఏరి భూములను సాగుకు అనుకూలంగా చేసినట్లు తెలిపారు. దీంతో ఆ భూములపై గ్రామంలోని పెత్తందార్ల కన్ను పడిందన్నారు. 2021లో దళిత గిరిజనులపై దాడి చేసిన పెత్తందార్లను ఎస్‌సి, ఎస్‌టి కేసులో అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో అరెస్టులు జరిగాక, కొందరు రైతులు ఈ భూములకు దూరంగా ఉన్నారని తెలిపారు. అయితే వైసిపి నాయకుడు ఎడ్ల మల్లయ్య వెలుగువారిపాలెం విఆర్‌ఓ రమణారెడ్డి అండతో ఉమ్మడి గడ్డ భూముల్ని సొంతం చేసుకోవాలనే దురుద్దేశంతో ఈనెల 14న పొలాలలోకి అక్రమంగా ప్రవేశించి సజ్జ పంటను ధ్వంసం చేశాడన్నారు. 20 మంది ఎస్‌సి, ఎస్‌టి రైతులు 16 ఎకరాల్లో సాగుచేసిన సజ్జ పైరును ధ్వంసం చేయడంతో రూ.3 లక్షల నష్టం వాటిల్లిందన్నారు. చింతలపాలెంలో పెత్తందారీ రైతులకు భూములు ఉన్నప్పటికీ, దళిత, గిరిజనులు బాగు చేసిన భూమిలో 6 ఎకరాలు ఆక్రమించారన్నారు. మరో 20 ఎకరాలు ఆక్రమించేందుకు ఎడ్ల మల్లయ్య, విఆర్‌ఓ రమణారెడ్డి కుట్ర చేశారన్నారు. ఎడ్లమల్లయ్య ముఠాను అరెస్టు చేయాలని, విఆర్‌ఓ రమణారెడ్డిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం బాధితులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా, ఒంగోలు ఆర్‌డిఓను విచారణ అధికారిగా నియమించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దారా అంజయ్య, దళిత నాయకులు కాకుమాను రవి, మక్కెన వర కుమార్, కన్నా తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేస్తున్న బాధితులు

మద్యం తాగి వాహనం నడిపితే చర్యలు

ప్రజాశక్తి-చీమకుర్తి

మాట్లాడుతున్న సీఐ

మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని చీమకుర్తి సిఐ సుబ్బారావు హెచ్చరించారు. సోమవారం ఆయన ఈ మేరకు విలేకరులతో మాట్లాడారు. వాహనాలపై ఆర్టీవో ఇచ్చిన నంబర్ ప్లేట్లు మాత్రమే వినియోగించాలన్నారు. ఇతర గుర్తులు, చిహ్నాలు ఉండరాదన్నారు. మోటారు సైకిల్‌పై ఇద్దరికి మించి ప్రయాణించరాదన్నారు. వాహనాలు అతివేగంగా నడపరాదనీ, ప్రతిఒక్కరూ హెల్మెట్ ధరించాలన్నారు. మాదకద్రవ్యాలు, పేకాట, బెట్టింగ్, కోడిపందాలు సమాచారం తెలిస్తే ఫోన్ 9121102131, 9154880849 నంబర్లుకు ఫోన్ చేయాలని పేర్కొన్నారు. సైబర్ నేరాల గురించి అప్రమత్తంగా ఉండాలనీ, ఫోన్‌లో వచ్చే లింకులు ఓపెన్ చేసి, ఓటీపీలు ఇతరులకు చెప్పరాదన్నారు.

దొంగబాబాలకు మొక్కడం సరికాదు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

గురుపూర్ణిమ రోజున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేవూరులో కోట్లాది రూపాయల ప్రభుత్వ భూములను ఆక్రమించిన దొంగస్వామి రామదూతకు మొక్కడం ముఖ్యమంత్రిగా ఆయన హోదాకు తగని పని అని హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నార్నే వెంటక సుబ్బయ్య తెలిపారు. సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు కనిపిస్తే పారిపోవాల్సిన దొంగస్వామికి చంద్రబాబు దండాలు పెడితే ఆయన ఆక్రమించిన భూమిని అధికారులు ఎలా స్వాధీనం చేసుకుంటారని ప్రశ్నించారు. చంద్రబాబుకు భజన చేస్తే తన మీద ఉన్న కేసుల గురించి పట్టించుకోరని దొంగస్వామి ఈ రకంగా నాటకాలు ఆడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పౌర సమాజం నాయకులు గుమ్మళ్ల నరసింహారావు, హేతువాద సంఘం సభ్యులు శిఖా చంద్రశేఖర్ బాబు, సుభాని, పేరయ్య, సిపిఐ నాయకులు ఉప్పుటూరి ప్రకాశరావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ శరత్

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జేవీవీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ శరత్

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రస్తుతం వాతావరణంలో వచ్చిన మార్పుల కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలుతున్నాయని, సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జన విజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బి.శరత్ సూచించారు. జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మార్కాపురంలోని శ్రీ విద్య కోచింగ్ సెంటర్‌లో 'సీజనల్ వ్యాధుల'పై అవగాహన సదస్సు సోమవారం సాయంత్రం జరిగింది. ఈ సదస్సుకు జన విజ్ఞాన వేదిక పట్టణ ఉపాధ్యక్షులు చెక్కిలం శ్రీధర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ శరత్ మాట్లాడుతూ వర్షాకాలం సీజన్ ప్రారంభం కావడంతో సీజనల్ వ్యాధులు ప్రభలుతాయన్నారు. డెంగీ, మలేరియా వంటి వ్యాధులు దోమల వల్లే వస్తాయన్నారు. దోమలు పెరిగే నీటి గుంటలపై నూనె వంటి పదార్థాలను చల్లాలన్నారు. పరిసర ప్రాంతాల్లో నీరు నిలవ లేకుండా చూసుకోవాలరు. వేడిచేసి, శుద్ధి చేసిన నీటిని మాత్రమే సేవించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా నాయకులు ఏనుగుల రవికుమార్ మాట్లాడుతూ మూఢనమ్మకాలను పారద్రోలాలన్నారు. జన విజ్ఞాన వేదిక జిల్లా కార్యవర్గ సభ్యులు ఉదయగిరి వెంకట్రావు మాట్లాడుతూ నైతిక విలువలు పాటిస్తూ క్రమశిక్షణతో మెలగాలన్నారు. ఆరోగ్య విషయాలపై ముందుగానే దష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు ఆర్ విప్లవ కుమార్, వి నందగోపాల్, భవాని తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంపులు

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం మున్సిపాలిటీలో నేటి నుండి ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఇ.కిరణ్ సోమవారం తెలిపారు. ఈ క్యాంపులో నూతన ఆధార్ కార్డులు ఎన్‌రోల్ చేయడం, బయోమెట్రిక్ అప్‌డేట్ చేయడం, డెమోగ్రాఫిక్ అప్‌డేట్ చేయడం, ఆధార్ కార్డు డౌన్‌లోడ్ చేయడంతో పాటు కలర్ ప్రింట్ చేయడం వంటి సర్వీసులు అందుబాటులో ఉంటాయన్నారు. మార్కాపురం మున్సిపాలిటీలో ఈ నెల 27వ తేదీ వరకు ఈ సదుపాయం అందుబాటులో ఉంటుందన్నారు. 23, 24వ తేదీల్లో సచివాలయం-5లో, 25, 26వ తేదీల్లో సచివాయం-18లో, 27వ తేదీన పూలసుబ్బయ్య కాలనీలో ఎంపియుసి స్కూల్ నందు స్పెషల్ ఆధార్ క్యాంపులు జరుగుతాయన్నారు.

ఇసుక కోసం క్యూ కట్టిన లారీలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

జరుగుమల్లి మండలం సతుకుపాడు వద్ద ఉన్న ఇసుక డంప్‌కు సోమవారం లారీలు, ట్రాక్టర్లు క్యూ కట్టాయి. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఇసుక తీసుకెళ్లడానికి డంపు దగ్గర బారులు తీరాయి. ఇసుక కోసం కొండపి నియోజకవర్గంలోని 6 మండలాల నుంచే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కూడా సతుకుపాడుకు వాహనాలు వస్తుంటాయి. సోమవారం 62 టిప్పర్లు, 43 ట్రాక్టర్లు టంగుటూరు-కామేపల్లి రోడ్డులో ఉన్న ఈ రోడ్డుపై సతుకుపాడు వరకు వరస క్రమంలో నిలిచి ఉన్నాయి. వరుస క్రమంలో వెళితే తప్ప ఇసుక దొరకని పరిస్థితుల్లో ట్రాక్టర్ డ్రైవర్లు, టిప్పర్ డ్రైవర్లు రోడ్డుపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఓ పక్కన క్యూగా వాహనాలను నిలుపుకొని ఉన్నారు. రూ.1360 తీసుకొని ఒక ట్రాక్టర్ ఇసుకను ఇస్తున్నారు. దీనికి సంబంధించి ఆధార్, ఫోన్ నెంబరు, గ్రామం వివరాలు తీసుకొని ఇసుకను అందజేస్తున్నారు. మైనింగ్ శాఖ అధికారులు ఆధ్వర్యంలో ఈ ఇసుక రవాణా జరుగుతుంది. వరుస క్రమంలో వాహనాలు వెళ్లి ఇసుకను తీసుకునే పరిస్థితి అక్కడ ఉంది. ఆ వాహనాల బారులు చూస్తే ధర్నాలు ఏమైనా జరుగుతున్నాయా అనిపించే పరిస్థితి అక్కడ కనిపిస్తుంది. సతుకుపాడు నుంచి శింగరాయకొండకు 31 కిలోమీటర్ల దూరం ఉండటంతో రవాణా ఖర్చులు పెరిగిపోతున్నాయని గృనిర్మాణదారులు చెబుతున్నారు. ఏ ప్రాంతానికి ఆ ప్రాంతంలో ఇసుక డంపులు నిల్వ చేయడం ద్వారా రవాణా ఖర్చులు తగ్గుతాయని వారు చెబుతున్నారు. ఇసుక డంపును ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

ఇసుక కోసం బారులు తీరిన టిప్పర్లు

ఆ పాఠశాలలో ముగ్గురే ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నీరు లేక ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు

యర్రగొండపాలెం మండలంలోని గంజివారిపల్లె గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు 143 మంది విద్యార్థులు చదువుతున్నారు. పదో తరగతిలో 19 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ పాఠాలు బోధించడానికి ఉపాధ్యాయులు మాత్రం లేరు. కేవలం తెలుగు, హిందీ, లెక్కలు బోధించడానికి ముగ్గురు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారు. మిగతా సబ్జెక్టులకు ఉపాధ్యాయులే లేరు. దీంతో అన్ని సబ్జెక్టుల ఆ ముగ్గురు ఉపాధ్యాయులే బోధించాల్సిన పరిస్థితి నెలకొంది. ఆ పాఠశాలలో ఉపాధ్యాయులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు విద్యాశాఖపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో వారి అవస్థలు చెప్పనలవి కావు. ఇంత జరుగుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు కావాలని, సౌకర్యాలు సమకూర్చాలని అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని తెలిపారు. గత్యంతరం లేక ఉన్న ఉపాధ్యాయులతోనే తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు.

OFFICE OF THE RECOVERY OFFICER - II
DEBTS RECOVERY TRIBUNAL
(Ministry of Finance, Government of India)
Ground & 1st Floor, 31-31-21, Sai Baba Street, Narayan Bhawanam, Dabagardens, Visakhapatnam -530020

FORM - 17
(See rule 53 of the Second Schedule to the Income-tax Act, 1961)
NOTICE FOR SETTLING A SALE PROCLAMATION
R.P. No. 996 of 2017 in OA No. 851 of 2015
Union Bank of India (e-Andhra Bank), Main Branch, Eluru Road, Gudivada, Krishna District
Versus
Sri Mada Subrahmanyam & another

To
(CDR-1) Sri Mada Subrahmanyam, S/o. Venkata Subba Rao, Nallamothuvaripalem, Karlapalem Mandal, Via Bapatla, Guntur District.
(CDR-2) Sri Pinniboyina Nagaraju, S/o. Sambaiah, D.No. 1-322, Nallamothuvaripalem, Karlapalem Mandal, Via Bapatla, Guntur District.

Whereas in execution of Recovery Certificate dated 02-08-2017 in **O.A.No. 851 of 2015 for Rs. 68,43,971.80 ps.** with future interest @ 11.50% p.a. with quarterly rests and penal interest of 2% p.a. with quarterly rests on the above said amount from 04-12-2015 till realization forwarded by the Hon'ble Presiding Officer, Debts Recovery Tribunal, Visakhapatnam, the undersigned has ordered the sale of the under mentioned immovable properties.

You, the Certificate Debtors/Defendants above named, are hereby informed that on or after fifteenth day from the date of service of this notice has been fixed for drawing up the proclamation of sale and settling the terms thereof. You are requested to bring to the notice of the undersigned any encumbrances, charges, claims or liabilities attaching to the said properties or any portion thereof.

SPECIFICATION OF PROPERTY

SCHEDULE - B : Property covered under Document No. 1882/2008 dated 05-06-2008 belonging to Defendant No. 1 : Guntur District, Bapatla sub registry, Karlapalem mandal, Nallamothuvaripalem panchayat property covered under D.No. 33R out of an extent of Ac 4.40 cents an extent of Ac 0.90 cents or 4356 sq.yards or 3659 sq.meters site along with RCC daba house with Door No. 1-508 with assessment No. 866 comprising romm of 190 sq.feet, RCC bathroom, lavitry of 640 sq.feet and cement sheets shed of 900 sq.feet along with doors, windows etc with current meter no. 378 situated within the following **boundaries : East :** Boundary of Gariganti Narsimharao house; **South :** Boundary of Gariganti Sudheer property; **West :** Road; **North :** Boundary of Sitamahalaxmi site.

(Given under my hand and seal of this Tribunal at Visakhapatnam on the 25th June, 2024)

(B.N.S.V.S.K. BANGARRAJU)
Recovery Officer-II
Debts Recovery Tribunal, Visakhapatnam

వినూత్న రీతిలో టోల్‌ప్లాజా కార్మికుల నిరసన

◆ డిమాండ్లు పరిష్కరించే వరకు పోరాటం ◆ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మజుందర్

ప్రజాశక్తి - మార్టూరు రూరల్

కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గత కొద్ది రోజులుగా ఆందోళన చేస్తున్నప్పటికీ యాజమాన్యం పట్టించుకోకపోవడం దారుణమని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మజుందార్ పేర్కొన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు ఆధ్వర్యంలో బొల్లాపల్లి టోల్ ప్లాజా కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టోల్ ప్లాజా నుండి సింహపురి ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ కార్యాలయం వరకు కార్మికులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. కార్యాలయం వద్ద మోకాళ్లపై నిలబడి వినూత్నంగా నిరసన తెలిపారు. కార్మికులకు మద్దతుగా మజుందార్ మాట్లాడారు. 2004లో బొల్లాపల్లి వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన టోల్ ప్లాజాలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకుండా యాజమాన్యం ఇబ్బందులకు గురిచేసిందని అన్నారు. చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చి నేటికీ అమలు చేసేందుకు ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నేటి ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెంచడానికి టోల్ ప్లాజా యాజమాన్యం తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి సంవత్సరం కార్మికులకు బోనస్ చెల్లించాలని కోరారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న కార్మికుల పాత బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. జాతీయ రహదారిపై విధులు నిర్వహిస్తున్న కార్మికులకు సేఫ్టీ పరికరాలు అందించాలని కోరారు. ఉద్యోగులకు పని సర్దుబాటు సౌకర్యం తిరిగి కల్పించాలని కోరారు. సంస్థలో విధులు నిర్వహిస్తున్న ప్రతి కార్మికుడికి రెండున్నర రోజులు వేతనంతో కూడిన సెలవు మంజూరు చేయాలని అన్నారు. హౌస్ కీపింగ్ సిబ్బందిని యధావిధిగా కంపెనీ సిబ్బందిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. క్యాంటీన్‌ను తిరిగి పునరుద్ధరించి సబ్సిడీతో భోజనాన్ని అందించాలని కోరారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను సింహపురి ఎక్స్ ప్రెస్ వే లిమిటెడ్ యాజమాన్యం పరిష్కరించని పక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళనలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి రాజశేఖర్, సిరికొండ శ్రీనివాసరాజు, కోశాధికారి తొట్టెంపూడి కిషోర్, టోల్ ప్లాజా కార్మికులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి నిరసన ధర్నా చేస్తున్న టోల్‌ప్లాజా కార్మికులు

మురుగునీరు తొలగించాలని ధర్నా

ప్రజాశక్తి - చీరాల

పట్టణంలోని రోశయ్య కాలనీలో ఇళ్లమధ్యలో ఉన్న మురుగునీటిని తొలగించాలని కోరుతూ స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద పట్టణ పౌర సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సమాఖ్య కన్వీనర్ ఎన్ బాబురావు మాట్లాడారు. రోశయ్య కాలనీలో రోజువారి పనులు చేసుకుని జీవన సాగించే నీరు పేదలని, వారికి 18ఏళ్ల క్రితం నీటి కుంటని సదును చేసి కాలనీ నిర్మించారని అన్నారు. ఇప్పటికీ కాలనీలో మౌళిక సదుపాయాలు కల్పించలేదని అన్నారు. మునిసిపల్ అధికారులు పట్టణంలోని 30, 31, 32వార్డుల డ్రైనేజీ నీటిని కాలనీ మీదకు వదలడంతో ఆ మురుగునీరు పారుదల అవకాశం లేక ఏళ్ల తరబడి ఇళ్లమధ్య నిలబడి దుర్గంధం వెదజల్లుతుందని అన్నారు. దోమలు, అంటువ్యాధులతో సహజీవనం సాగిచాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. గతంలో పిల్లలు ఆడుకొంటూ మురుగునీతిలో పడి ఒక బాలుడు మృతి చెందిన ఘటనలు ఉన్నాయని అన్నారు. ప్రతి ఏటా డేగ్యు బారిన పడే పతిస్థితి ఉందన్నారు. ఇటీవలే అర్థం కాని వ్యాధి సోకి ఒక యువకుడు చనిపోయిన పరిస్తుతులలో కాలనీ వాసులు భయాందోళనల్లో ఉన్నారని అన్నారు. అధికారుల దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పట్టించుకోలేదని తెలిపారు. మున్సిపల్ అధికారులు తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపలేదని అన్నారు. అధికారులు వెంటనే స్పందించి నివాసాల మధ్య మురుగునీటిని తొలగించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వి భగవాన్ దాస్, ఎస్‌కె జానీ, ఎం సురేష్, వంశి, రాజశేఖర్, సెల్వి పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న రోశయ్యకాలనీ వాసులు

స్పందన వినతులకు సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - రేపల్లె

స్పందన అర్జీలను సత్వరం పరిష్కారం చేయాలని ఆర్‌డిఒ హేల షారోన్ అదేశించారు. స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో ఐదు అర్జీలు అందాయని అన్నారు. మండలంలోని కైతేపల్లి గ్రామానికి చెందిన మేరగ ప్రసాద్ నీటి కనెక్షన్ కోసం, నల్లూరు నార్త్ గ్రామానికి చెందిన సజ్జా జయమ్మ కబ్జాకు గురైన తన ఇంటి స్థలం సమస్య పరిష్కరించాలని, నందుతుమ్మల, పోటుమెరక, మోళ్ళగుంట గ్రామాల ప్రజలు పీడబ్ల్యూడి కాలువ నీరు సముద్రంలోకి వెళ్లకుండా ఆపుతున్నారని, పోటుమెరక గ్రామానికి చెందిన కొసరాజు త్రిమూర్తి రాజు, ముదునూరి నరసింహారావు అనువారు 100 ఎకరాలకుపైగా చెరువులు సాగు చేయడం వలన పంట పొలాలు దెబ్బతింటున్నాయని, నగర మండలం మంత్రిపాలెంకు చెందిన దోమ యాకోబు ఇంటి పరిసర ప్రాంతాల్లో గొర్రెలు, మేకలు, పెంపకం వలన వ్యర్థాలతో వచ్చే అనారోగ్య సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాలు అందజేసినట్లు ఆర్డీఒ తెలిపారు. స్పందనలో వచ్చిన ప్రతి ఫిర్యాదుకు అధికారులు తక్షణమే స్పందించి త్వరిత గతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

వినతి పత్రం స్వీకరిస్తున్న ఆర్‌డిఒ హేలాషారోన్

22 నుంచి పాఠశాలల్లో 'శిక్షా సప్తాహ్'

ప్రజాశక్తి - పర్చూరు

కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జాతీయ విద్యావిధానం (ఎన్‌ఇపి) ప్రవేశపెట్టి నాలుగేళ్లయిన సందర్భంగా జూలై 22 నుండి 29వరకు వారం రోజుల పాటు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో 'శిక్షా సప్తాహ్' కార్యక్రమం సోమవారం నిర్వహించారు. సమగ్ర శిక్ష సమన్వయకర్త వి సత్యసాగర్, ఎంఇఒ పి వెంకట రామ్మయ్య, ప్రిన్సిపాల్ విశ్వరాణి, సిఆర్‌పిలు యు సాయి, ఎ ఉమా మహేశ్వరరావు నాగులపాలెంలోని డాక్టరు బిఆర్ అంబేద్కర్ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల్లో బోధన సామాగ్రి ప్రదర్శన తిలకించారు. స్థానిక వనరులతో బోధన అభ్యసన సామాగ్రి తయారు చేసి ప్రదర్శించారు.

బోధనా పరికరాలుపరిశీలిస్తున్న సత్యసాగర్

వినతి పత్రం అందజేస్తున్న ఉపాధి హామీ కూలీలు

ఉపాధి కూలీల ధర్నా

ప్రజాశక్తి - అద్దంకి

ఉపాధి కూలీలకు పెండింగులో వున్న ఆరు వారాల బిల్లులు ఇవ్వాలని, ప్లే సిప్పలు ఇవ్వాలని, ఉపాధి పనులు కల్పించాలని కోరుతూ ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఒ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా చేర్నా నిర్వహించారు. ధర్నా నుద్దేశించి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తంగరాల వెంకటేశ్వర్లు మాట్లాడారు. గత మూడు నెలల నుండి ఉపాధి కూలీలు చేసిన పనికి ఆరు వారాల బిల్లుల బకాయి ఉన్నాయని అన్నారు. వెంటనే కూలీ బకాయిలు ఇవ్వాలని కోరారు. కూలీలకు పే స్లిప్పులు ఇవ్వాలని అన్నారు. ఎన్నికల అనంతరం నిలిపిన ఉపాధి పనులు తిరిగి చేపట్టి పేదలకు పని కల్పించాలని కోరారు. పట్టణ పేదలకు కూడా ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఎం సుబ్బారావు, అధ్యక్షులు కె హనుమంతరావు, మహిళా సంఘం నాయకులు కె ప్రమీల, ఎసుమని, తంగిరాల రాణిమ్మ పాల్గొన్నారు. అనంతరం గ్రీవెన్స్‌లో తహాశీల్దారు, ఎంపిడిఒ, ఎపిఒను కలిసి వినతి పత్రం అందజేశారు.

గంగయ్యకు నివాళులర్పిస్తున్న సిపిఎం నాయకులు

అలుపెరుగని కార్మిక నాయకుడు గంగయ్య

ప్రజాశక్తి - చీరాల

అలుపెరుగని కార్మిక నాయకుడు కామ్రేడ్ గంగయ్యని సీపీఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య అన్నారు. సీపీఎం సీనియర్ నాయకులు గుండూరి గంగయ్య ఇంటి వద్ద వర్ధంతి సభ సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి గంగయ్య మాట్లాడుతూ గుండూరి గంగయ్య పోస్టల్ ఉద్యోగిగా ఉద్యమానికి పరిచయం అయి తరువాత సిఐటియు నాయకునిగా సిపిఎం కార్యకర్తగా, ఉద్యోగిగా రిటైర్మెంట్ తర్వావాత పెన్షనర్ల సమస్యలపై చివరి వరకు ఉద్యమాలను అంటిపెట్టుకుని ప్రజలకు సేవలు చేసిన వ్యక్తి గంగయ్యని అన్నారు. గంగయ్య మరణం ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. సభకు ఎం వసంతరావు అధ్యక్షత వహించారు. సభలో సిపిఎం పట్టణ కార్యదర్శి ఎన్ బాబురావు, పి కొండయ్య, డి నారపరెడ్డి, ఐవి ప్రసాద్, సిఐటియు నాయకులు బి సుబ్బారావు, బి శ్రీనివాసరావు, కె యోహాను, ఆర్‌విఎస్ రామిరెడ్డి, బి పోతురాజు, సుధీర్, ప్రజా నాట్య మండలి నాయకులు భగవాన్ దాస్, సుబ్బారావు, కిరణ్ పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేస్తున్న మణికేశ్వరం యువకులు

మణికేశ్వరం సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి - అద్దంకి

విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సూచన మేరకు రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్‌ను మర్యాద పూర్వకంగా కలిసి మణికేశ్వరం గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రాన్ని ఐటిడిపి అధ్యక్షుడు షేక్ కరిముల్లా సోమవారం అందజేశారు. ఆయన వెంట గ్రామంలోని టిడిపి యువ నాయకులు పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షునిగా నాగుల పున్నారావు

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి - చెరుకుపల్లి

రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షునిగా చెరుకుపల్లికి చెందిన నాగుల పున్నారావు ఎన్నికయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన రేషన్ డీలర్ల సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు టి రవిచంద్రరెడ్డి పాల్గొని నాగుల పున్నారావును ఏకగ్రీవంగా ప్రతిపాదించారు. ఈసందర్భంగా రేషన్ డీలర్లు నూతన అధ్యక్షుడిని అభినందించారు. కార్యక్రమంలో బాజీబాబు, వేణుకుమార్, రజనీకాంత్, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వంగవీటి రాధాతో మాట్లాడుతున్న మహేష్ నాయుడు

వంగవీటి రాధాను కలిసిన 'తోట'

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

కాపు రాష్ట్ర నాయకుడు వంగవీటి రాధాను యర్రగొండపాలెంకు చెందిన టిడిపి కాపు నాయకుడు తోట మహేష్ నాయుడు సోమవారం విజయవాడలోని ఆయన స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేశారు. కొద్దిసేపు యర్రగొండపాలెం నియోజకవర్గంలోని కాపు నాయకుల సమస్యలు, రాజకీయ ప్రాధాన్యతతో పాటు టీడీపీకి సంబంధించిన పలు సమస్యలు చర్చించారు. తోట మహేష్ నాయుడు వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

చిన్నారులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దశ్యం

నోట్ పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి-శింగరాయకొండ

కందుకూరు పట్టణానికి చెందిన జంగాల ప్రవళిక, పుష్పలత సహకారంతో రోటరీక్లబ్-శింగరాయకొండ కార్యదర్శి మరియు న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శింగరాయకొండ పరిధిలోని సుందర్ నగర్‌లో నూతనంగా గిరిజనుల చిన్నారులకు ఏర్పాటు చేసిన ప్రభుత్వ పాఠశాలలో సోమవారం నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి బ్రహ్మయ్య మాట్లాడుతూ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి సహకారంతో తానే స్వయంగా గిరిజన ప్రాంత చిన్నారులకు సహాయం చేయాలనే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. పాఠశాల అభివృద్ధికి ప్రభుత్వ సహకారంతోపాటు, దాతల చేయూత ఎంతైనా అవసరం ఉందన్నారు. విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్‌డి.జయకుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

బకింగ్‌హామ్ కెనాల్ పనులు పూర్తి చేయాలి

ఆర్అండ్‌బీ అధికారులకు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలు

ప్రజాశక్తి-కొత్తపట్నం

కొత్తపట్నం మండలం కేంద్రంలోని బకింగ్‌హామ్ కెనాల్‌పై నిర్మించిన బ్రిడ్జిని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా, రహదారులు మరియు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణం ఎస్టిమేషన్స్, చేపట్టిన పనులు తదితర వివరాలను ఆర్అండ్‌బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్‌లో ఉన్న బ్రిడ్జి సేఫ్టీ వాల్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఆర్అండ్‌బీ అధికారులను ఆదేశించారు. అనంతరం కొత్తపట్నం మండల కేంద్రంలో చేపట్టి అసంపూర్తిగా వున్న రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న రోడ్డు నిర్మాణ పనులను, డివైడర్ పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈమె వెంట ఆర్అండ్‌బీ ఎస్ఈ దేవానందం, ఈఈ గోపి నాయక్, తహశీల్దార్ హేమంత్ కుమార్ తదితరులు ఉన్నారు.

బకింగ్‌హామ్ కెనాల్ పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

ఆర్వో బ్రిడ్జిని పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం, సూరారెడ్డిపాలెం రైల్వే క్రాసింగ్ 199 నెంబరు వద్ద నిర్మించనున్న బ్రిడ్జి ప్రదేశాన్ని సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా రహదారులు, భవనాల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా బ్రిడ్జి నిర్మాణం అంచనా తదితర వివరాలను ఆర్అండ్‌బీ అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట ఆర్అండ్‌బీ ఎస్ఈ దేవానంద్, ఈఈ గోపి నాయక్ పలువురు అధికారులు ఉన్నారు.

స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. స్వాతంత్ర దినోత్సవం నిర్వహణపై జిల్లా అధికారులతో కలెక్టరేట్‌లో సోమవారం సమావేశం నిర్వహించారు. అనంతరం కలెక్టర్ వెంకట మురళి, ఎస్‌పి తుషార్ డూడీ, జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు కలిసి పోలీస్ కవాతు మైదానం, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున వర్షాలు కురిసినప్పటికీ వేడుకలకు ఆటంకం లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. వేడుకల కోసం పోలీస్ కవాతు మైదానాన్ని ముస్తాబు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలన్నారు. జిల్లా అభివృద్ధిని చాటి చెప్పేలా శకటాల ప్రదర్శన ఉండాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలన్నారు. వేడుకలకు హాజరయ్యే ప్రేక్షకులు, చిన్నారులకు తాగు నీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆహుతులను అలరించేలా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. మైదాన ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఎస్‌పి తుషార్ డూడీ మాట్లాడుతూ స్వాతంత్ర వేడుకలు జయప్రదంగా నిర్వహించడానికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్.సత్తిబాబు, బాపట్ల ఆర్‌డిఒ రవీందర్, బాపట్ల డిఎస్‌పి సిహెచ్.మురళీకష్ణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వేడుకల కోసం పరేడ్ మైదానాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి

చెక్కు అందజేస్తున్న కరస్పాండెంట్ మదిద్దశెట్టి శ్రీధర్

నేషనల్ ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్‌కు విద్యార్థి ఎంపిక

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగానికి చెందిన కె. పరంజ్యోతి ఎంఎస్ చదువుకొనేందుకు యూకేలోని టాప్ టెన్ యూనివర్సిటీలో ఒకటైన యూనివర్సిటీ ఆఫ్ బ్రిస్టన్‌లో సీటు సాధించారు. దీనికి గాను భారత ప్రభుత్వం అందించే నేషనల్ ఓవర్‌సీస్ స్కాలర్ షిప్‌కు ఎన్నిక కావడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ ప్రోత్సాహక నగదు బహుమతిగా రూ.లక్ష చెక్కు అందజేసి అభినందించారు. దీంతో పాటు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.వి.కె. మూర్తి, డీన్ ఎకడమిక్స్ డాక్టర్ సివి. సుబ్బారావు, డీన్ స్టూడెంట్స్ ఎఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ప్లానింగ్ అండ్ ఎవల్యూషన్ డాక్టర్ టిఆర్ చైతన్య, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.అప్పారావు అభినందనలు తెలియజేశారు.

హుండీ ఆదాయం లెక్కింపు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలంలోని వల్లూరమ్మ దేవస్థానం హుండీ సోమవారం దేవాదాయ శాఖాధికారుల సమక్షంలో లెక్కించారు. 147 రోజులకు గాను రూ.24,38,001 ఆ దాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు. హుండీ లెక్కిం పు కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ పరిశీలకులు సీహెచ్ వేణుగోపాలరావు, వాసవి దేవాదాయ సమితి తెనాలి ప్రతినిధులు, అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-తర్లుపాడు

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ మరియు గ్రామ పరిసరాలలో మరమ్మతులు నిర్వహిస్తున్న కారణంగా 23వ తేదీ ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 10 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తామని విద్యుత్ శాఖ ఏఈ హనుమాన్ నాయక్ తెలిపారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

జమ్ములపాలోంలో మాజీ సర్పంచి నివాసంలో డాక్టర్ మాదాసి వెంకయ్య

అంకమ్మతల్లి కొలుపుల్లో డాక్టరు మాదాసి వెంకయ్య

ప్రజాశకి-టంగుటూరు

టంగుటూరు మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో అంకమ్మతల్లి కొలుపులు సోమవారం జరిగాయి. అంకమ్మ తల్లి కొలుపుల్లో కొండపి నియోజకవర్గ మాజీ సమన్వయ కర్త డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొన్నారు. జమ్ములపాలెం మాజీ సర్పంచి ప్రతినిధి వీరరాఘవులు ఇంటి వద్ద జరిగిన కొలుపులలో పాల్గొని కొలుపుల వేడుకలను తిలకించారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు మండల వైసీపీ కన్వీనర్ హరిబాబు, దగ్గుమాటి శంకరరెడ్డి, శ్రీనివాసరావు, వేణు, డేవిడ్‌రాజ్, క్రాంతి పలువురు నాయకులు పాల్గొన్నారు.

చీమకుర్తి ఏరియా గ్రానైట్ పాలిషింగ్ ఓనర్స్ అసోసియేషన్

అధ్యక్షుడిగా కాట్రగడ్డ రమణయ్య

ప్రజాశక్తి-చీమకుర్తి

చీమకుర్తి ఏరియా గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల ఓనర్సు అసోసియేషన్ అధ్యక్షుడిగా కాట్రగడ్డ రమణయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం సాయంత్రం ఆదిత్య పాలిషింగ్ యూనిట్‌లో అధ్యక్షుడు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సంఘం సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కాట్రగడ్డ రమణయ్య, కార్యదర్శిగా నూకల సురేంద్ర కుమార్, ఉపాధ్యక్షుడిగా షేక్ అహమ్మద్ బాషాను ఎన్నుకున్నారు. ఏరియా జిల్లా ప్రతినిధిగా కందిమళ్ళ గంగాధరరావు, గౌరవాధ్యక్షులుగా చిన్నపు రెడ్డిమస్తాన్‌రెడ్డి, గోగినేని నాగయ్యను, కోశాధికారిగా సాయిని, కమిటి సభ్యులుగా రామకృష్ణ, సంపత్‌రెడ్డి, కె కిషోర్, మారం సుబ్బారెడ్డి, గోరంట్ల చెన్నయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఘనంగా అభినందించారు. గ్రానైట్ పాలిషింగ్ యూనిట్ల యజమానుల సమస్యలపై పనిచేయాలని నూతన కమిటీ తీర్మానించింది. ఈ కార్యక్రమంలో యజమానులు గొల్లపూడి కోటేశ్వరరావు, ఎస్‌కె అప్‌సాలేహా, కోటిరెడ్డి, గోగినేని శ్రీనివాసరావు, ఎస్‌కె రఫి, ఎస్‌కె షరీఫ్ పాల్గొన్నారు.

నూతన అధ్యక్షుడు కాట్రగడ్డ రమణయ్యను అభినందిస్తున్న పాలిషింగ్ యూనిట్ల సంఘం నాయకులు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కుమార్

ప్రజాశక్తి-కొండపి

గ్రామాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్పెషల్ డిప్యూటి కలెక్టర్ ఏ.కుమార్ గ్రామస్థులకు తెలియచేశారు. సోమవారం మండలంలోని వెన్నూరు ఎస్సీ కాలనీని, స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా వెన్నూరు గ్రామంలో మురికి కాలువలు, పరిసరాలను పరిశీలించి పంచాయతీ కార్యదర్శికి, గ్రామస్థులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, ఫలహారశాల, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయం మరియు హాస్టల్ ప్రాంగణములోని పరిశుభ్రతను పరిశీలించారు. ఇందులో భాగంగా ప్రిన్సిపాల్‌కు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కళాశాల ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని మురుగు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, విద్యార్థినులకు మంచి నీరు, భోజన సదుపాయం విషయమై పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు బి.కిరణ్ కుమార్, ఎంపీడీవో నాగమణి, ఈవోఆర్‌డీ వేణు కళాశాల సిబ్బంది ఉన్నారు.

వెన్నూరు ఎస్సీ కాలనీలో పర్యటిస్తున్న డిప్యూటీ కలెక్టర్ కుమార్

మాట్లాడుతున్న జాఫర్ సాదిక్

పోస్టాఫీస్ పథకాలు ప్రతి ఇంటికీ చేరవేయాలి

ప్రజాశక్తి-కొండపి

పోస్టాఫీస్ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా సిబ్బంది పని చేయాలని పోస్టల్ అధికారి జాఫర్ సాధిక్ సూచించారు. సోమవారం కొండపి సబ్ ఆఫీస్ పరిధిలో పోస్టల్ సిబ్బందితో మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలలో దాచుకొని చాలా మంది పొదుపుదారులు మోసపోయారని అలా జరగకుండా ఉండాలంటే పోస్టల్ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో సౌత్ సబ్ డివిజన్ అధికారి రవికుమార్ పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం, మిల్లంపల్లి పరిధిలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర, బాలికల పాఠశాలలలో విద్యార్థులకు వెంకటాద్రిపాలెం ప్రభుత్వ వైద్యశాల వైద్యాధికారులు డాక్టర్ వి.కోటా నాయక్, డాక్టర్ ఎస్.నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ ప్రతిఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటించాలన్నారు. అనంతరం వంట గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, స్నానపు గదులు, పరిసరాలను పరిశీలించి బ్లీచింగ్ చల్లించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వైవీ నాగేశ్వర ప్రసాద్, ఎంఈవో ఆంజనేయులు, ప్రిన్సిపాళ్లు ఎస్.తిరుమలరెడ్డి, అబ్దుల్ సలాంఖాన్, బయన్న, సిహెచ్‌వో రేణుక, హెల్త్ సూపర్ వైజర్లు, పీసీహెచ్ వెంకటేశ్వర్లు, కోరికమ్మ, వైద్య సిబ్బంది రవి, ఆవులయ్య, నాగమణి, నిరంజన్, రామిరెడ్డి, నలగాటి వెంకట్రామయ్య నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చిన్నారులను బడిలో చేర్పించాలి

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలంలోని హనుమంతుని గూడెంలో సార్డ్స్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగేశ్వరరావు మాట్లాడుతూ బడి ఈడు చిన్నారులను బడిలో చేర్పించాలన్నారు. చదువుతోనే ప్రయోజకులవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, సార్డ్స్ సంస్థ స్పాన్సర్ షిప్ ఆఫీసర్ మహా లక్ష్మి, ఫీల్డ్ కో ఆర్డినేటర్ చిన్నబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

త్రిపురాంతకం చెరువును నింపండి

- వ్యాపార స్థలంగా మారిన చెరువు
- రూ. లక్షల్లో నిధులు ఖర్చు..
- చుక్క నీరు రాని వైనం
- చోద్యం చేస్తున్న అధికారులు

ప్రజాశక్తి-త్రిపురాంతకం

త్రిపురాంతకం చెరువు 24 సంవత్సరాలుగా నీరు లేక వెలవెలబోతోంది. చెరువును స్థానిక నాయకులే ఆక్రమించి నీటి ప్రవాహాన్ని అడ్డుకొని నీటి కొరతను సృష్టిస్తున్నారు. త్రిపురాంతకం చెరువును సహజ వనరుగా గుర్తించిన అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం సకాలంలో కురిసిన వర్షాలకు వచ్చే నీటి ప్రవాహం చెరువుకు చేరే విధంగా ప్రణాళికలు రూపొందించారు. గుంటూరు జిల్లా శిరిగిరిపాడు నుంచి ప్రకాశం జిల్లా, పుల్లలచెరువు మండలంలోని చిన్న కండ్లేరు వాగు వద్ద ఎస్కేప్ ఛానల్ నిర్మించి పెద్ద కండ్లేరు వాగు నుంచి చాపలమడుగు, చెన్నంపల్లి, మిట్టపాలెం ఎస్కేప్ ఛానల్ నుంచి త్రిపురాంతకం చెరువుకు నీరు చేరేది. త్రిపురాంతకం చెరువు ఆయకట్టు విస్తీర్ణం సర్వే నెంబర్ 703లో మొత్తం 415 ఎకరాలు. దీనిలో రెండు సబ్ డివిజన్లుగా విడగొట్టి పది ఎకరాలు అమ్మవారి దేవాలయానికి విడగొట్టారు. అప్పటి బ్రిటిష్ పాలకులు ఈ విధంగా చెరువు నింపి రెండు వేల ఎకరాల విస్తీర్ణానికి సాగురు నీరు మరియు తాగునీరు అందించారు. కాల క్రమేణా నల్ల దొరల పాలనలో విలాసవంతమైన జీవితాల కోసం బడా బాబులు తమ స్వార్థ, రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం పుల్లలచెరువు మండలం నుంచి త్రిపురాంతకం చెరువు వరకు స్థలాలను ఆక్రమించి నీటి ప్రవాహాన్ని అడ్డుకొని నీటి కొరతను సృష్టించారు. అంతేకాకుండా త్రిపురాంతకం మండల నాయకులు తన అనుచరుల కోసం, బంధువర్గం కోసం త్రిపురాంతకం చెరువును వ్యాపార స్థలంగా మార్చేశారు. 24 సంవత్సరాల నుంచి ఇప్పటి వరకు చెరువుకు నీరు రాకుండా అధికారుల సహకారంతో తమ వ్యాపారమే స్వప్రయోజనంగా చెరువును వాడుకొని మండల ప్రజలకు నీటి కష్టాలు సృష్టించారు. ఈ మండల ప్రజల దాహార్తి తీరాలన్నా, మెట్ట వ్యవసాయం సాగు చేయాలన్నా, ఆక్రమణలో ఉన్న చెరువు భూమిని ప్రభుత్వం స్వాధీన పరచుకొని కుందంపల్లి నుంచి వాగు సాలు గుర్తించి నిబద్ధతతో ప్రణాళికలు రూపొందించినట్లయితే త్రిపురాంతకం చెరువులో 1.5 టీఎంసీ నీటిని నిల్వ చేయవచ్చు. దీంతో ఏడాది పొడవునా చుట్టు పక్కల పలు గ్రామాలకు మంచినీటిని అందించడంతో పాటు వ్యవసాయ బోర్లలో భూగర్భ జలమట్టం పెరిగి, మెట్ట వ్యవసాయం సాగు చేసుకోవడానికి అవకాశం కలుగుతుందని మిట్టపాలెం, రామసముద్రం, దువ్వలి, లేళ్లపల్లి తదితర గ్రామాల ప్రజలు వలసలను కూడా నివారించవచ్చునని ప్రజాశక్తి పరిశీలనలో తేలింది. త్రిపురాంతకం మండలంలో మంచినీటి ట్యాంకర్ల తోలకాలనికి రూ. ఐదు నుంచి రూ. ఎనిమిది కోట్లు ఖర్చు అవుతుండగా ఈ ట్యాంకర్ల ఖర్చును చెరువు నీటి ప్రవాహానికి ఖర్చుచేస్తే శాశ్వత పరిష్కారం దొరుకుతుందని, ఈ నూతన ప్రభుత్వమైనా దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని శాశ్వత పథకాన్ని రూపొందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పూడిక తీయకపోవడంతో చెరువుకు నిలిచిపోయిన నీటి ప్రవాహం

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని ఎంఈవో కత్తి శ్రీనివాసులు అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విద్యా విధానం -2020 ప్రవేశపెట్టి నాలుగు సంవత్సరాలు అయిన సందర్భంగా సోమవారం వార్షికోత్సవం నిర్వహించారు. శింగరాయకొండ పరిధిలోని శ్రీరాంనగర్ పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంఈవో కత్తి శ్రీనివాసరావు, ఆవుల శ్రీనివాసులు, ప్రధానోపాధ్యాయురాలు కె.మహాలక్ష్మి పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు పి.సుజాత, ఉపాధ్యాయులు మాలేపాటి ప్రభాకర్‌రెడ్డి, విద్యార్థులు తయారు చేయించిన మేళాను ప్రారంభించారు. పాత నోట్లు పాత కాయిన్స్‌తో ఏర్పాటు చేసిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. పాకల ఉన్నత పాఠశాలలో మొదటి రోజు కార్యక్రమంగా టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (బోధన అభ్యసన సామగ్రి) దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు స్థానిక వనరుల సహాయంతో తయారుచేసిన బోధన అభ్యసన సామగ్రిని పాఠశాలలో ప్రదర్శించారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివిధ రకాల టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ తయారు చేసి ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డివిఎస్.ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తర్లుపాడు: జాతీయ విద్యా విధానం ప్రారంభమై నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మండలంలోని లింగారెడ్డి కాలనీ ప్రాథమిక పాఠశాలలో "శిక్షా సప్తాహ్" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ ఎడ్యుకేషన్, సమగ్ర శిక్ష వారి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ మౌలాలి తెలిపారు. జులై 22 నుంచి 29 వరకు ఏడు రోజులు పాటు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. 22వ తేదీ సోమవారం మొదటి రోజు లో భాగంగా ఉపాధ్యాయులు విద్యార్థులు రూపొందించిన చార్టు, స్థానిక వనరులతో టీఎల్ఎం ప్రదర్శన నిర్వహించి జాతీయ విద్యా విధానం (2020) గూర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఏడు రోజులు పాటు నిర్వహించే కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దావలి పాల్గొన్నారు.

విద్యార్థులు తయారు చేసిన బోధన సామగ్రి

పొగాకు అమ్మకాలు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు పొగాకు వేలం కేంద్రానికి దావగూడూరు, చింతలపాలెం, కాకుటూరివారిపాలెం, తూర్పునాయుడు పాలెం పాలేటిపాడు గ్రామాల రైతులు పొగాకు సూర ముక్క, పండుగుల్ల బేళ్లను అమ్మకానికి తీసుకు వచ్చారని వేలం నిర్వహణాధికారి అట్లూరి శ్రీనివాసరావు తెలిపారు. రైతులు సూర ముక్క 541 బేళ్లలో 63,526 కేజీలు అమ్మకానికి తీసుకు రాగా అత్యధిక ధర కేజీ రూ. 180, అత్యల్ప ధర కేజీ రూ. 60, సరాసరి ధర కేజీ రూ. 93-31 పైసలు పలికింది. పండు గుల్ల పొగాకు వేలం కేంద్రానికి 14 బేళ్లలో 1353.60 కేజీలు అమ్మకానికి రైతులు తీసుకు వచ్చారు. పండుగుల్ల కేజీ అత్యధిక ధర రూ.173, అత్యల్ప ధర కేజీ 101, సరాసరి ధర కేజీ 139-38 పైసలు పలికింది.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అనూష

పరిశుభ్రత పాటించాలి

ప్రజాశక్తి-కొండపి

పాఠశాలల్లో ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించాలని పెట్లూరు పిహెచ్‌సి వైద్యులు అనూష అన్నారు. కొండపిలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం ఆమె ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాలను ఆరోగ్య సిబ్బందితో కలిసి సందర్శించారు. భోజనశాల, వంటగది, మంచినీటి ప్లాంట్‌ని పరిశీలించారు. పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి జలుబు, దగ్గు, చర్మ వ్యాధుల తో బాధపడుతున్న 16 మంది పిల్లలను గుర్తించి వారికి చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.అరుణ, గురుకులం సిబ్బంది మరియు పెట్లూరు సిబ్బంది యం.రవిబాబు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-శింగరాయకొండ

ప్రభుత్వం పశుపోషకులకు అందించే రాయితీ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని శింగరాయకొండ పశువైద్యుడు డాక్టర్ ఎన్.హజరత్ తెలిపారు. ప్రభుత్వం రాయితీపై అందించిన జొన్న విత్తనాలను సోమవారం పశువైద్యశాలలో రైతులకు అందజేశారు. పాడి పశువులకు పచ్చి మేతను తగినంత అందించడం వలన దాణా ఖర్చులు తగ్గి, పాల దిగుబడి పెరిగి, పాడి రైతులకు ఆదాయం పెరుగుతుందని తెలిపారు. జొన్న విత్తనాలను 75 శాతం రాయితీపై 5 కిలోల బ్యాగును రూ.89.38కే అందిస్తున్నట్లు వివరించారు. మొదటి విడతగా మండలానికి వచ్చిన 2 మెట్రిక్ టన్నుల జొన్న విత్తనాలను రైతులు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి రైతులు మరియు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

జొన్న విత్తనాలు పంపిణీ చేస్తున్న సిబ్బంది

శ్రీశైలం రోడ్డును విస్తరించరా..?

- ప్రమాద భరితంగా రోడ్డు మలుపులు
- తరచూ ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

హైదరాబాదు నుంచి శ్రీశైలం, దోర్నాల, కుంట వరకూ 765 జాతీయ రహదారి నిర్మాణానికి 2013లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి అనుమతులు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. దోర్నాల నుంచి శ్రీశైలం వరకూ 50 కిలోమీటర్ల పొడవున అటవీ ప్రాంతం ఉంది.ఆ ప్రాంతంలో జాతీయ రహదారి నిర్మించేందుకు కేంద్ర ప్రభుత్వం అనుమతులు మంజూరు చేయలేదు. అప్పట్లో ఈ రహదారి నిర్మాణానికి రూ. 180 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేశారు. అటవీ శాఖ అనుమతి లేని కారణంగా 11 ఏళ్ల నుంచి దస్త్రం ముందుకు కదలలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం పలు రాష్ట్రాల భక్తులు ఈ రహదారి నుంచి శ్రీశైలంకు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారి ఐదున్నర మీటర్ల వెడల్పుతో ఉండడంతో ఎదురెదురుగా వాహనాలు

ప్రమాద భరితంగా ఉన్న రోడ్డు మలుపులు

వచ్చినప్పుడు వాహన చోదకులకు ఇక్కట్లు తప్పడం లేదు. ఎదురుగా వచ్చినా వాహనానికి సైడ్ ఇవ్వాలంటే డ్రైవర్లకు తల ప్రాణం తోకక్కొస్తుంది. ఈ క్రమంలో ఘాట్ రోడ్డులో ఏడాదిలో సుమారు 30 ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆస్తి నష్టంతో పాటు ప్రాణ నష్టం కూడా సంభవిస్తోంది.

నూతన ప్రభుత్వంపై ఆశలు..

నూతన ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా ఉన్న కొణిదెల పవన్ కళ్యాణ్ అటవీ శాఖ మంత్రి కూడా కావడంతో కేంద్రంతో మాట్లాడి శ్రీశైలం ఘాట్ రోడ్డులో 765 జాతీయ రహదారి నిర్మాణానికి అనుమతులు తీసుకొస్తారని ఈ ప్రాంత ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు. 765 జాతీయ రహదారి నిర్మాణంతో కుంట, దోర్నాల, శ్రీశైలం, హైదరాబాద్ మధ్య దూరం తగ్గుతుందని, ప్రమాదాల రేటు సైతం పడిపోతుందని ప్రజలు భావిస్తున్నారు.దోర్నాల నుంచి హైదరాబాద్ వెళ్లాలంటే చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుందని చెబుతున్నారు. అదే జాతీయ రహదారి నిర్మిస్తే నేరుగా హైదరాబాద్ వెళ్లేందుకు బస్సుల సౌకర్యం కలుగుతుందని చెబుతున్నారు. రహదారుల నిర్మాణానికి ప్రాధాన్యతను ఇచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 765 జాతీయ రహదారి నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు. ఘాట్ రోడ్డులో 50 కిమీ పరిధిలో ఎనిమిది మీటర్లు వెడల్పు కలిగిన రోడ్డును నిర్మించాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.

పంటలను ముంచుతున్న 'నల్లమడ'

(మొదటిపేజీ తరువాయి)

ఏర్పాటు చేయకపోవడంతో ఎగువ ప్రాంతం నుంచి వచ్చే మురుగునీరు నల్లమడ వాగులో చేరుతుంది. దీంతో ఈ వాగు ద్వారా వరద ముప్పు పెరిగింది. తుఫాన్లు, భారీ వర్షాలు సంభవించిన సందర్భాల్లో నల్లమడవాగులో నీటి ఉధతి పెరిగి వేలాది ఎకరాల్లో పంటలకు నష్టం వాటిల్లుతోంది. ఈ వాగులో ముళ్ళపొదలు, గుర్రపు డెక్క,జమ్ము భారీగా పెరిగింది. దీంతో వరదలు వచ్చిన సమయంలో నీరు దిగుకు వెళ్లే అవకాశం లేక పంటపొలాలు ముంపునకు గురవుతున్నాయి. నరసాయపాలెం లాకుల నుంచి అప్పాపురం మధ్య ఏటిఒడ్డున ఉప్పరపాలెం ప్రక్కన కృష్ణా కాలువ పైగా అండర్ టన్నెల్ ద్వారా ఈ వాగు ప్రవహిస్తోంది. ఇక్కడి తూములు మట్టి, ఇసుక మేటతో మూసుకు పోయాయి. వరదల సమయంలో ఈ తూముల వద్ద నీరు నిలిచి పోతుంది. దీంతో పంటలు మునిగి పోతున్నారు. వాగుకు ఇరువైపులా ఉన్న కట్టల మట్టి వరదల సమయంలో కొట్టుకు పోతుంది. కట్టలు బలహీనంగా మారు తున్నారు. ఫలితంగా వరద నీరు వచ్చినప్పుడు వాగు కట్టలకు గండ్లు పడు తున్నాయి.గత ఏడాది తుఫాను సమయంలో పర్చూరు, చెరుకూరు, కొండపాటూరు, అంతకు ముందు సంవత్సరం అప్పికట్ల ప్రాంతాల్లో వాగు కట్టలు తెగి పంట పొలాలు మునిగాయి. ఇటీవల పర్చూరు , తూర్పు పిన్నిబోయిన వారిపాలెం, కొత్తూరు, జిల్లెలమూడి, మూలపాలెం ప్రాంతాల్లో వందల ట్రాక్టర్ల మేర వాగు మట్టిని అక్రమార్కులు తరలించారు. దీంతో వాగు కట్టలు మరింత బలహీనంగా మారాయి. గతంలో నల్లమడ వాగుకు వరదలు వచ్చి పంటనష్టం జరిగిన సందర్భాల్లో అప్పటి ముఖ్యమంత్రులు వైఎస్. రాజశేఖరరెడ్డి, కొణిజేటి రోశయ్య, కిరణ్‌కుమార్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి నల్లమడవాగు పరీవాహక ప్రాంతంలో పర్యటించారు. వాగులు పొంగడం కారణంగా జరుగుతున్న నష్టాల గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. వాగులకు మరమ్మతులతో పాటు నల్లమడ వాగు సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అయితే నిధులు మంజూరు చేసిన పరిస్థితి లేదు. తూతూ మంత్రంగా గుర్రపుడెక్క, జమ్ము తొలగించేందుకు అరకొరగా నిధులిచ్చారు. సక్రమంగా బిల్లులు రాక ఆ పనులు సక్రమంగా జరగలేదు. 2016లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్రాంతంలో పర్యటించారు. నల్లమడ వాగు ఆధునీకరణ కోసం నిధులు మంజూరు చేస్తామన్నారు. ఆచరణలో నిధులు విడుదల కాలేదు. గత డిసెంబరులో వరదల కారణంగా పంటపొలాలు ముగినిపోయాయి. ఆ సమయంలో ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు బాపట్ల,పర్చూరు ప్రాంతాల్లో పర్యటించారు. వరదల కారణంగా పంటపొలాలు మునిగిపోతున్న తీరును పరిశీలించారు. వాగులు, పంట కాలవలకు పడిన గండ్లను చూశారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే పంటలకు నష్టం వాటిల్లికుండా వాగులు, కాలువల మరమ్మతుల కోసం చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. వర్షాలు కూడా పడుతున్నాయి. అయినప్పటికీ వాగుల మరమ్మతుల ఊసే లేదు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసి వాగులు, పంట కాలువ ఆధునీకరణ నిధులు మంజూరు చేయాలని కోరారు. ఎపి రైతుసంఘం రాష్ట అధ్యక్షుడు వి.కృష్ణయ్య, నల్లమడ రైతు సంఘం నేత డాక్టర్ కొల్లా రాజమోహన్ ఈప్రాంతంలో పర్యటి ంచారు. పంటలు ముంపుకు గురికాకుండా తీసుకోవాల్సిన చర్యలు, నిధుల గురించి జిల్లా కలెక్టర్ ద్వారా రాష్టప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నల్లమడ వాగును ఆధునీకరించి, పంటకాలువల మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

'జడ'కు నాగబాబు అభినందనలు

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలులో డొక్కా సీతమ్మ పేరుతో నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న జనసేన పార్టీ నాయకులు జడ బాల నాగేంద్ర యాదవ్‌ను ఆపార్టీ అగ్రనాయకుడు కొణిదెల నాగబాబు అభినందించారు. బాల నాగేంద్ర జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నాగబాబును సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఒంగోలులో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమం గురించి బాలనాగేంద్ర నాగబాబుకు వివరించారు. వివరాలు తెలుసుకున్న నాగబాబు బాలనాగేంద్రకు ప్రత్యేకమైన అభినందనలు తెలిపారు. ఇది చాలా బృహత్తర కార్యక్రమం అని, అప్పట్లో బ్రిటీష్ వాళ్లు సైతం డొక్కా సీతమ్మను అభినందించేవారని గుర్తు చేశారు. అన్నదాన కార్యక్రమాన్ని కొనసాగించాలని,పార్టీకి మంచి పేరు తీసుకు రావాలని, పార్టీ అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని నాగబాబు తెలిపారు. ఒంగోలు నియోజకవర్గంలో పార్టీ క్రీయాశీలక

నాగబాబుకు బుద్ధుని చిత్ర పటం అందజేస్తున్న జడ

సభ్యత్వాన్ని బాగా చేర్పించాలని సూచించారు. నాగబాబును కలిసిన వారిలో జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, కోటా సుధాకర్ నాయుడు, మెట్ల రామకృష్ణ, పార్శ కోటయ్య తదితరులు ఉన్నారు. ఒంగోలులో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో ఐదోరోజు బిజెపి నాయకులు యట్టా రాజా పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమానికి రూ.25వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. రాజ చేతులు మీదుగా సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

వికలాంగ బాలుడికి శ్రవణ యంత్రం అందజేత

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్ : వికలాంగ బాలుడికి శ్రవణ యంత్రాన్ని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అందజేశారు. మద్దిపాడు మండలం కీర్తిపాడుకు చెందిన మొండ్రు స్టీవెన్ (13)పుట్టుకతోనే వినికిడి సమస్యతో బాధపడుతున్నాడు. ఈ సమస్య దైనందిన జీవితంతో పాటు విద్యాభ్యాసానికి తీవ్ర ఇబ్బంది కలిగిస్తుందని స్టీవెన్ తల్లి పద్మావతి సోమవారం నిర్వహించిన మీకోసం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గోపాలకష్ణకు విన్నవించుకున్నారు. స్పందించిన జేసీ దరఖాస్తుదారునికి శ్రవణ యంత్రం మంజూరు చేయాలని వికలాంగుల సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. దీంతో వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి. అర్చన శ్రవణ యంత్రాన్ని సమకూర్చారు. శ్రవణ యంత్రాన్ని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మీకోసం సమావేశ మందిరంలో బాలుడికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గోపాలకష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు జి.అర్జన, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో నగదు గోల్‌మాల్

(మొదటిపేజీ తరువాయి)

మనోజ్ వర్మ ఖాతాదారుల పాస్ పుస్తకాలలో డబ్బులు జమ అయినట్లు నమోదు చేసినట్లు తెలిపారు. హెడ్ పోస్టాఫీసులో జమ చేయలేదన్నారు. ఆన్‌లైన్‌లోనూ నమోదు చేయలేదని తెలిపారు. ఇటీవల డబ్బులు విత్ డ్రా చేసుకొనేందుకు ఓ ఖాతాదారుడు పోస్టాఫీసుకు వెళ్లినట్లు తెలిపారు. టెక్నికల్ సమస్య ఉందని, సర్వర్ పనిచేయడం లేదని రేపు, మాపు రావాలంటూ ఆ ఖాతాదారుడిని వారం రోజుల పాటు తిప్పుకున్నట్లు తెలిపారు. చివరకూ ఆ ఖాతాదారులు పిట్లవానిపాలెం పోస్టాఫీసు వద్దకు వెళ్లి పాస్ పుస్తకాన్ని చెక్ చేయించుకుంటే ఆయన పేరుతో ఎలాంటి డిపాజిట్ లేదని తెలిసిందన్నారు. ఈ విషయం తెలియడంతో పోస్టాఫీసులో నగదు దాచుకున్న వారంతా పిట్లవానిపాలెం పోస్టాఫీసు వద్దకు తమ పాస్ పుస్తకాలను పరిశీలించుకున్నట్లు తెలిపారు. వారి ఖాతాల్లో నగదు జమ చేయలేదని తేలినట్లు తెలిపారు. ఈ విషయం గురించి తెలియడంతో పోస్టల్ ఉద్యోగి గోపి మనోజ్ వర్మ పారిపోయినట్లు తెలిపారు. ఈ విషయం గురించి పోస్టల్ ఉన్నతాధికారులు, నగరం పోలీసులకు ఫిర్యాదు చేసినా వారు ఖాతాదారులకు ఎలాంటి భరోసా ఇవ్వలేదన్నారు. బాధితులకు న్యాయం జరిగే వరకూ సిరిపూడి పోస్టాఫీసు బాధితుల పోరాట కమిటీగా పోరాడ తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొప్పుల గోపి, బాధితులు మల్లేశ్వరి, అంజలి,దివ్య,గోపి,సాల్మన్ రాజు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు

ప్రాంగణ ఎంపికలకు స్పందన

ప్రజాశక్తి-మార్కాపురం

స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాలలో దివీస్ ల్యాబరేటరీస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సోమవారం ప్రాంగణ నియామకాలు చేపట్టారు. ఈ ప్రాంగణ నియామకాలకు విశేష స్పందన లభించింది. ఉదయం 10 గంటలకే 84 మంది ఆశావహులు వచ్చినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. హైదరాబాద్, శ్రీకాకుళం, అనంతపురం, నెల్లూరు, విజయవాడ, తిరుపతి, గుంటూరు, వినుకొండ, గిద్దలూర, నంద్యాల, బేస్తవారిపేట, కంభం, ఒంగోలు, దోర్నాల నుంచి ఈ నియామక ప్రక్రియకు హాజరైనట్లు ఆయన తెలిపారు. బిఫార్మసీ, ఎంఎస్‌సి, బిఎస్‌సి, బిటెక్, ఐటిఐ కోర్సులు, పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు ఈ డ్రైవ్‌లో పాల్గొన్నట్లు ప్రిన్సిపల్ వివరించారు. ఈ సందర్భంగా ప్రాంగణ నియామకాల విభాగం సమన్వయకర్త కె.పవన్‌కుమార్ మాట్లాడుతూ జాబ్ డ్రైవ్ విజయవంతం కావడంలో ప్రత్యేక పాత్ర పోషించిన రసాయనశాస్త్ర విభాగాధిపతి పి.శ్రీధర్, ఉపన్యాసకులు కె.సాయిలీల, వ్యక్తిగత సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేసిన అధ్యాపకులు, అధ్యాపకేతరులకు, శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. దివీస్ సంస్థ హెచ్‌ఆర్. కె.రామక్రిష్ణ మాట్లాడుతూ పదవ తరగతి, ఐటిఐ అర్హత కలిగిన వారికి ప్రాంగణంలోనే నియామక పత్రాలు అందజేసినట్లు చెప్పారు. మిగిలిన వారికి దివీస్ సంస్థ నుంచి 40 రోజుల్లో నియామక ఉత్తర్వులు మెయిల్ ద్వారా లేదా పోస్టు ద్వారా అందుతాయన్నారు. ఎంపికైన వారిని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి.రాజగోపాల్‌రెడ్డి, ఎంవి.క్రిష్ణారెడ్డి, విఆర్‌కె ప్రసాద్, డాక్టర్ వెన్నా క్రిష్ణారెడ్డి, జిఎల్.రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, క్యాంపస్ అండ్ రిక్రూట్‌మెంట్ ట్రైనింగ్ విభాగం సమన్వయకర్త కె.పవన్‌కుమార్, పరిశోధనా విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం.శేషుకుమార్, రసాయనిక శాస్త్ర విభాగం అధిపతి పి.శ్రీధర్, ఉపన్యాసకులు కె. సాయికుమార్, అకడమిక్ ఇన్‌ఛార్జి డాక్టర్ పిఆర్‌కె.ప్రసాద్, బిసిడిఇ సమన్వయకర్త ఎంవి.రాఘవేంద్ర, అధ్యాపకులు అభినందించారు.

మాట్లాడుతున్న ఎంఇఒ

విద్యా వారోత్సవాలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాలు సోమవారం ప్రారంభించారు. యర్రగొండపాలెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు పిచ్చిరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఇఒ ఆంజనేయులు మాట్లాడుతూ పాఠ్యాంశ బోధన, సులభ బోధన, విద్యార్థులకు సులభంగా అర్థం కావడానికి టిఎల్‌ఎం చక్కగా ఉపయోగపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇఒ-2 మల్లూ నాయక్, ప్రధానోపాధ్యాయులు జిడ్డు వెంకటేశ్వర్లు, లక్ష్మి, ఉపాధ్యాయులు శేషారావు, శాఖమూరి శ్రీనివాసరావు, సాధిక్, పోలమ్మ, ఈశ్వరమ్మ, మేరి జయజ్యోత్స్న, రత్నయ్య, మహేశ్వరి, సిఆర్‌ఎంటిలు మూర్తి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

'మీకోసం' అర్జీలకు సత్వర పరిష్కారం

ప్రకాశం జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) లో అందిన అర్జీలకు సత్వర పరిష్కారాన్ని అందించాలని కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా కలెక్టర్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి సోమవారం విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దరఖాస్తులను నిర్దేశించిన సమయంలో పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్‌లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. న్యాయ సంబంధమైన సమస్యల అర్జీలను పరిష్కరించడంలో అధికారులు తగిన జాగ్రత్తలు పాటించాలన్నారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాల కృష్ణ, డిఆర్‌ఒ వి.విశ్వేశ్వరరావు, ఎస్‌డిసిలు వర కుమార్, ఝాన్సీ లక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

భూ ఆక్రమణలు

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి : కలెక్టర్

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

భూ ఆక్రమణలు, ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని వివిధ ప్రాంతాలకు అర్జీదారులు తమ సమస్యలపై వినతి పత్రాలు అందజేశారు. 83 అర్జీలు వచ్చాయి. తన పరిధిలోని అర్జీలకు కలెక్టర్ అక్కడికక్కడే పరిష్కారం చూపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతోనూ మాట్లాడి అర్జీలను పరిశీలించి పరిష్కరిం చాలని ఆదేశించారు.

అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుంటే అధికారులు పట్టించు కోకపోవడం ఏమిటని పలువురు తహశీల్దార్లను మందలించారు. ఆరోపణలపై విచారించి చర్యలు తీసుకోవాలని డిఆర్‌ఒను ఆదేశించారు. ప్రభుత్వ భూములను సంరక్షించాల్సిన బాధ్యత తహశీల్దార్లు, ఆర్‌డిఒలపై ఉందన్నారు. జిల్లా అభివద్ధికి ప్రతిపాదించిన ప్రాజెక్టులపై అధికారులు మూడు రోజుల్లో నివేదిక ఇవ్వాలన్నారు. సాగర్ మాల కింద ఆక్వా పార్కు, హార్బర్లు, బాపట్ల నుంచి చీరాల వరకు టూరిజం హబ్ ఏర్పాటుపై నివేదిక ఇవ్వాలన్నారు. చిన్నగంజాం ఫిషింగ్ హార్బర్ ఏర్పాటు ప్రతిపాదనలు పంపాలన్నారు. చీరాలలో మెగా టెక్స్ టైల్స్ పార్కు అభివద్ధి, రైల్వే ఓవర్ బ్రిడ్జి, రైల్వే అండర్ పాస్‌ల నిర్మాణం ఏఏ ప్రాంతాలలో అవసరమో వాటిపై నివేదిక ఇవ్వాలన్నారు. పత్రికలలో ప్రచురితమయ్యే కథనాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవాలను గుర్తించాలన్నారు.

జిల్లా సంయుక్త కలెక్టర్ బి.సుబ్బారావు మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డుల జారీలో నిర్లక్ష్యం తగదన్నారు. తహశీల్దార్లు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. సమస్యలపై వచ్చే ఫిర్యాదులను పరిశీలించి వాటికి తక్షణమే పరిష్కార మార్గం చూపాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్. సత్తిబాబు, బాపట్ల ఆర్‌డిఒ జి. రవీందర్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

ప్రజా ఫిర్యాదుల పరిష్కారానికి కృషి

ప్రకాశం జిల్లా ఎస్‌పి దామోదర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ప్రజా ఫిర్యాదుల పరిష్కారమే పరమావధిగా పనిచేస్తామని, అర్జీలపై సమగ్ర విచారణ జరిపి న్యాయం చేస్తామని ఎస్‌పి దామోదర్ తెలిపారు. స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 92 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ఫిర్యాదుదారుల లిఖిత పూర్వక వినతులను ఎస్‌పి స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడారు. వారి ఫిర్యాదుల పూర్వాపరాలు తెలుసుకుని చట్టపరిధిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఫిర్యాదులపై తక్షణ విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోని భాధితులకు న్యాయం అందించాలన్నారు. ఫిర్యాదులపై అలసత్వం వహించకుండా నిర్ణీత గడువులో పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, అదనపు ఎస్‌పి (క్రైమ్) ఎస్‌వి. శ్రీధర్ రావు, ప్యానల్ అడ్వకేట్ బివి. శివరామకష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

ఫిర్యాదుదారులతో మాట్లాడుతున్న ఎస్‌పి దామోదర్

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో నగరపాలక సంస్థ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కమిషనర్ జస్వంతరావు ఆదేశించారు. కార్పొరేషన్, సచివాలయ సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపునీరు సాఫీగా పోతురాజు కాలువలో కలిసే విధంగా నగరంలోని ప్రధాన డ్రెయిన్‌లలో పూడిక తీత పనులు చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాల కారణంగా ప్రజలకు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేయాలని కోరారు. 18004252858 నెంబర్‌కు ఫోన్ చేసి సమస్యను తెలియజేస్తూ వెంటనే సచివాలయ సిబ్బందికి, సంబంధిత విభాగాలకు సంబంధించిన కార్పొరేషన్ సిబ్బందికి తెలియజేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుంటామని పేర్కొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ జస్వంతరావు

పారిశుధ్య అధికారులతో సమావేశం.....

వర్షాకాలం నేపథ్యంలో నగరంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన చర్యలపై కమిషనర్ కార్పొరేషన్ పారిశుధ్య అధికారులు, సచివాలయ శానిటేషన్, ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. . సీజనల్ వ్యాధులు రాకుండా తీస ుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

లంక గ్రామాల రక్షణకు సూక్ష్మ ప్రణాళిక

జిల్లా కలెక్టర్ వెంకట మురళి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

కృష్ణానది పరివాహక ప్రాంతాలు ముంపునకు గురైతే లంక గ్రామాల్లోని ప్రజలను సంరక్షించడానికి సూక్ష్మ ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి చెప్పారు. కష్ణానది పరివాహక ప్రాంతాలలోకి వరద వస్తే ముంపునకు గురయ్యే గ్రామాల సంరక్షణ చర్యలపై కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కష్ణ నది కరకట్ట గట్లు బలోపేతంగా ఉంటే ప్రజలు క్షేమంగా ఉంటారని తెలిపారు. బలహీనంగా ఉన్న గట్లను గుర్తించాలన్నారు. మరమ్మతులకు యుద్ధప్రాతిపదికన అంచనాలు రూపొందించాలని జల వనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ప్రకాశం బ్యారేజీ నుంచి నాలుగు లక్షల క్యూసెక్కుల నీరు విడుదలైతే మూడు లంక గ్రామాలు ముంపునకు గురయ్యే అవకాశం ఉందన్నారు. ఆ గ్రామాలలోని ప్రజలను తరలించడానికి ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. మొదటి దశలో వద్ధులు, గర్భిణులు, చిన్నారులను గుర్తించాలన్నారు. అవసరమైన వాహనాలు, బోట్లు, వనరులు సమకూర్చుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు రహదారులు, విద్యుత్‌కు నష్టం వాటిల్లితే తక్షణమే పునరుద్ధరించ డానికి సిద్ధంగా ఉండాలన్నారు తాగునీటి పైప్ లైన్ లు లీకేజీ లేకుండా చూసుకోవాలన్నారు. గహాల మధ్య మరుగునీరు నిల్వలేకుండా చూడాలన్నారు. పారిశు ధ్య కార్యక్రమాలు వేగంగా చేపట్టడానికి ప్రణాళికలు రూపొందించు కోవాలన్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన వైద్య కిట్లు, ఔషధాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ సుబ్బారావు, జిల్లా రెవెన్యూ అధికారి సత్తిబాబు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదతరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట మురళి

సమస్యలు సంతృప్తికర రీతిలో పరిష్కరించాలి : ఎస్‌పి

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా

ఫిర్యాదుదారుల సమస్యలను సంతప్తికర రీతిలో పరిష్కరించాలని ఎస్‌పి తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదారుల నుంచి ఎస్‌పి స్వయంగా అర్జీలు స్వీకరించారు. వారితో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదుదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి సంతప్తికార రీతిలో పరిష్కరించాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఇతర సమస్యలపై 38 మంది అర్జీలు అందజేశారు.

20 సంత్సరాల క్రితం జరిగిన ప్రమాదంలో రెండు కాళు చచ్చుబడి నడవలేని స్థితిలో ఉన్న అద్దంకి మండలం సింగరకొండపాలెం గ్రామానికి చెందిన దాచేపల్లి నాగమల్లేశ్వరి తన సమస్యను విన్నవించుకోవడానికి జిల్లా పోలీసు కార్యాలయం వద్దకు వచ్చింది. పోలీస్ అధికారుల ద్వారా నాగమల్లేశ్వరి పరిస్థితి తెలుసుకున్న ఎస్‌పి స్వయంగా ఆమె వద్దకు వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఆమె ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారికి స్వయంగా ఫోన్ చేసి చట్టపరమైన చర్యలు తీసుకొని, త్వరిత గతిన సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్‌పి టిపి. విఠలేశ్వర్ , ఇన్‌స్పెక్టర్ సిహెచ్.సింగయ్య, ఇతర పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వికలాంగరాలితో మాట్లాడుతున్న బాపట్ల ఎస్‌పి తుషార్ దూడి